రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయం

వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




కేవీకే పరిపాలన భవనాన్ని ప్రారంభిస్తున్న సోమిరెడ్డి



ట్రాక్టర్ నడుపుతున్న ఎంపీ మాగంటి బాబు

వెంకట్రామన్నగూడెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వ్యవసాయ శాఖామంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తెలిపారు. గూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సంకల్పంతో సాకారం కార్యక్రమాన్ని ఆయన బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. భాజపాతో తెదేపా విడాకులు తీసుకునే ప్రసక్తేలేదని, కలిసే కాపురం చేస్తామని చెప్పారు. వ్యవసాయ రంగానికి ఈ ఏడాది బడ్జెట్లో రూ. 18 వేల కోట్లు కేటాయించామని తెలిపారు. ఇందులో ఉద్యాన పంటల అభివృద్ధికి రూ. 1400 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ నిధుల్ని రైతుల సౌకర్యార్థం అధికారులు, ప్రజాప్రతినిధులు ఖర్చుచేస్తే వచ్చే ఏడాది బడ్జెట్లో మరో రూ. వెయ్యి కోట్లను అదనంగా పెంచుతామని పేర్కొన్నారు. రైతుపథం పథకం కింద రాష్ట్రంలో 10 వేల ట్రాక్టర్లను రైతులకు రాయితీపై అందిస్తుండగా, జిల్లాలో 858 ట్రాక్టర్లను పంపిణీ చేయనున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి అర్హులైన రైతుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ట్రాన్స్‌ప్లాంటేషన్, రోటోవేటర్స్, స్ప్రేయర్లు వంటి యంత్ర పరికరాలను కూడా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్నామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సేద్యంలో ఆధునిక పద్ధతులను అవలంబించి రెండింతల ఆదాయాన్ని పొందాలని సూచించారు. డ్రిఫ్, స్ప్రింకర్ల సేద్యానికి ప్రభుత్వం రూ. 450 కోట్లు వెచ్చించిందని తెలిపారు. వరి పంటతోపాటు ఉద్యాన పంటల సాగుపై కూడా రైతులు దృష్టిపెట్టి అధిక లాభాలను గడించాలని పేర్కొన్నారు. రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చని, ఆ దిశగా రైతులు కృషి చేస్తే తక్కువ పెట్టుబడితోనే అధిక లాభాలను సాధించవచ్చని పేర్కొన్నారు. పలు జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రత్యేక రాయితీలిచ్చి రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు మాట్లాడుతూ 2022 నాటికి వ్యవసాయంలో రెండింతల ఆదాయం సాధించడానికి ఏడు అంశాలతో సంకల్పం తీసుకుంటున్నామని చెప్పారు. సముద్రాల్లోను, నదుల్లోను ఉండే రొయ్యల సాగును చెరువుల్లోను చేపట్టిన ఘనత మన రైతులదేనని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకుని ఆత్మహత్యలు, అప్పులుపాలు కాకుండా ప్రభుత్వానికే అప్పులిచ్చే స్థాయికి రైతులు ఎదగాలని చెప్పారు. పంటలకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలన్నారు. కార్మిక శాఖామంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ పేదరికాన్ని నిర్మూలించటంతోపాటు రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసి అభివృద్ధి బాటలో నిలపాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని అధిక దిగుబడులను సాధించాలని సూచించారు. ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు సుభిక్షంతోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. నాటు పొగాకు రైతుల సమస్యలను కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. నాటు పొగాకు రైతులకు జీఎస్టీ వర్తింపచేయవద్దని కోరామన్నారు. దేశంలో నదుల అనుసంధాన ఘనత సీఎం చంద్రబాబునాయుడుదేనని పేర్కొన్నారు. జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యవసాయ క్షేత్రాలకు రూ. 100 కోట్లతో గ్రావెల్ రోడ్లు పోయనున్నామని తెలిపారు. మాధవరం, జగన్నాథపురం, మారంపల్లి గ్రామాల్లో ఎర్రకాలువ వరదలతో నీట మునిగిన 326 హెక్టార్ల పంటకు రూ. 49 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేసినందుకు సోమిరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ నవభారత నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. సమగ్ర వ్యవసాయ పద్ధతులను అవలంబించడానికి విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తుల తయారీకి, ఆహార పదార్థాలను సురక్షితంగా ఉంచుకోవడానికి అవసరమైన చర్యలను కేంద్రం చేపట్టిందని వివరించారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత తెదేపాకే దక్కుతుందని వివరించారు. డీసీసీబి ఛైర్మన్ ముత్యాల రత్నం, వర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతి డాక్టర్ చిరంజీవ్ చౌదరి, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఆర్వీఎస్‌కె. రెడ్డి మాట్లాడారు. సంకల్పంతో సాకారం కరపత్రాన్ని ఆవిష్కరించి, రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. సోమిరెడ్డిని మాగంటి వెంకటేశ్వరరావు తనయుడు రాంజీ సత్కరించారు. ముందుగా కృషి విజ్ఞాన కేంద్రంలో రూ. 1.10 కోట్లతో నిర్మించిన కేవీకే పరిపాలనా భవనాన్ని, రైతు వసతి భవనాన్ని సోమిరెడ్డి ప్రారంభించారు. మాగంటి బాబు, మంత్రులు ట్రాక్టర్‌ను నడిపారు. వ్యవసాయ ప్రదర్శనశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గన్నమని దొరబాబు, వర్సిటీ అధికారులు డాక్టర్ బి. శ్రీనివాసులు, డాక్టర్ దిలీఫ్ బాబు, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ ఏ.సుజాత, డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ కరుణశ్రీ, డాక్టర్ రమాదేవితోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వేలంలో లడ్డూను దక్కించుకున్న భక్తులు

రూ.89,999 పలికిన గణపతి లడ్డూ

కొత్తబస్టాండ్ సెంటర్ (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని మెంటేవారితోటలో మెంటేవారితోట యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద 36 కిలోల లడ్డూను ప్రసాదంగా ఉంచారు. ఆ లడ్డూకు బుధవారం వేలంపాట నిర్వహించారు. రావూరి వెంకటసత్యకృష్ణ అప్పారావు, ఐతం శ్రీనివాస్ రూ. 89,999లకు లడ్డూను దక్కించుకున్నారు. పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, పట్టణ తెదేపా అధ్యక్షుడు తోట భోగయ్య, వార్డు కౌన్సిలర్ పంతం వెంకటసతీష్ చేతుల మీదుగా లడ్డూను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, యూత్ సభ్యులు మెంటే మనోజ్, తోట సురేష్, ఎస్‌కె. రెహ్మాన్, ముత్యాల అంజి, జి. సాయిరామ్ పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతులకు నిధులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: కస్తూరిబాగాంధీ విద్యాలయాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ద్వారా అమలుచేస్తున్న విద్యాకార్యక్రమాలపై మంత్రి శ్రీనివాసరావు అమరావతి నుంచి వీడియో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లాలో కేజీబీవీ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు చిన్నవి కావడంతో వాటిస్థానే పెద్దవి ఏర్పాటు చేయాలని ఎస్ఎస్ఏ జిల్లా ప్రాజెక్టు అధికారి వి.బ్రహ్మానందరెడ్డి మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ గంటకు వెయ్యి లీటర్ల తాగునీటిని అందించే ఆర్వో ప్లాంట్లను కేజీబీవీల్లో ఏర్పాటుచేస్తామని మంత్రి చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణాలకు తగిన నిధులను విడుదల చేస్తామన్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీల నిర్మాణానికి తగిన నిధులను మంజూరు చేస్తామన్నారు. ఆయా పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదుల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కేంద్రమా..కరుణించవా..

అయోమయంలో పొగాకు రైతులు అనుమతుల కోసం ఎదురుచూపులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: పరిమితికి మించి పండించిన పొగాకును విక్రయించేందుకు అనుమతులు రాకపోవడంతో జిల్లాలోని వర్జీనియా పొగాకు రైతులు కలవరపడుతున్నారు. అనుమతితో పాటుగా, అపరాధ రుసుముల భారం తొలగిస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నుంచి ఉత్తర్వులు వెలువడతాయన్న ఇన్ని రోజులుగా రైతులు ఆశాభావంతో ఉన్నారు. కానీ, ఒకవైపు పొగాకు విక్రయాలు ముగిసిపోతున్నా కేంద్రప్రభుత్వం కరుణించకపోవడం పట్ల పొగాకురైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని అన్ని వేలం కేంద్రాల్లోనూ అనుమతించిన మేర దాదాపుగా పొగాకువిక్రయాలు ముగిశాయి. దీంతో ఒకటి, రెండురోజుల్లో అన్నివేలం కేంద్రాల్లోనూ విక్రయాలను నిలిపివేయాలని అధికారులు నిర్ణయించారు. ఆగస్టు నెల ముగిసినా గత ఏడాది పండించిన పొగాకు అమ్మకాలు పూర్తికాకపోవడంతో రైతులు పరిస్థితి అయోమయంలో పడింది. ఇది ఇలా ఉండగా మరోవైపు ఈఏడాదిగానూ నాట్లు వేయడానికి పొగాకు నారు సైతం సిద్ధమవుతోంది.

ధర ఎలాగుంటుందో?

కర్నాటకరాష్ట్రంలో పొగాకు విక్రయాలను సెప్టెంబరు 8వ తేదీ నుంచి ప్రారంభించాలని పొగాకుబోర్డు ఉన్నతాధికారులు నిర్ణయించారు. అక్కడి వేలం కేంద్రాల్లో వేలం ప్రారంభమయ్యాక ఇక్కడి అనధికారిక పొగాకువిక్రయాలను ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాని ప్రభావం ఇక్కడ ధరలపై పడుతుందనే అనుమానం రైతులను వెంటాడుతోంది. పొగాకుబోర్డు, కేంద్ర వాణిజ్యమంత్రిత్వశాఖ అధికారుల నాన్చివేత ధోరణివల్ల తాము నష్టపోవాల్సి వస్తుందంటూ వాపోతున్నారు. జిల్లాలో బుధవారం నాటికి 36.93మిలియన్ కిలోల పొగాకు విక్రయమైంది. ఇంకా సుమారు 8మిలియన్ కిలోల పొగాకు విక్రయం కావాల్సి ఉంది. ఈ సందర్భంగా జిల్లాలో వేలం కేంద్రాల వారీగా విక్రయమైన పొగాకు పరిమాణం, సగటుధరలను పరిశీలిస్తే..

వేలంకేంద్రం	విక్రయమైన పొగాకు పరిమాణం (మి.కి.లలో)	కిలో పొగాకు సగటు ధర(రూ.లలో)
దేవరపల్లి	6.09	161.49
గోపాలపురం	6.78	159.17
కొయ్యలగూడెం	7.79	159.99
జంగారెడ్డిగూడెం-1	8.29	157.37
జంగారెడ్డిగూడెం-2	8.46	159.14

ఛైర్మన్ కలిశారు

కేంద్ర వాణిజ్యమంత్రిత్వశాఖ ఉన్నతాధికారులను, పొగాకు బోర్డుఛైర్మన్‌ను ఇటీవల కలిసి పశ్చిమగోదావరి జిల్లాలోని అదనపుపొగాకు విక్రయాలకు అనుమతివ్వాలని కోరారని పొగాకుబోర్డు కేంద్రకార్యాలయవేలం విభాగపు మేనేజరు రవికుమార్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. దీనికై అనుమతులు రావాల్సి ఉందని చెప్పారు.

ఇసుక అక్రమాల నిరోధానికి ప్రయత్నాలు



ఆదేశాలు భళా... అమలు ఎలా?

> జిల్లాలో 8 ప్రాంతాలకు ఆయా ర్యాంపుల నుంచి ఇసుక రవాణా చేసేలా ధరలను నిర్ణయించాం. జిల్లాలో ఇష్టానుసారం ఇసుకను విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటాం.
> - కాటంనేని భాస్కర్, కలెక్టర్

నిడదవోలు, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాను అడ్డగించడానికి ప్రభుత్వం, అధికారులు పలు చర్యలు తీసుకుంటున్నారు. దీనికి సంబంధించి నియమ నిబంధనలను ఎప్పటికప్పుడు మారుస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఇవి అమలు కాకపోవడంతో ఇసుక సామాన్యులకు కష్టాలు తప్పడం లేదు. మరోవైపు ఇసుకను అక్రమంగా తరలించి నిల్వ చేసి విక్రయించే విధానానికి అడ్డుకట్ట పడటం లేదు. ఇది అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది.

క్షేత్రస్థాయిలో అమలు కాని నిబంధనలు

ఆదేశమిలా

జిల్లాలో 8 ప్రాంతాలను గుర్తించి ఇసుక రవాణా ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఆ మేరకు ప్రస్తుతం ఎక్కడా అమలు కావడం లేదు. ప్రస్తుతం ఆరు క్యూబిక్‌మీటర్ల లోడుతో వెళ్లే లారీ ఏలూరుకు రూ. 5200, భీమవరానికి రూ. 4,400, జంగారెడ్డిగూడెంకు రూ. 4,400 , చింతలపూడికి రూ. 5200, తణుకు, నల్లజర్ల, తాడేపల్లిగూడెంలకు రూ. 3000, హనుమాన్‌జంక్షన్‌కు రూ. 5400గా వసూలు చేయాలని రవాణా ధరగా నిర్ణయించారు.

వాస్తవమిలా

ప్రస్తుతం ఏలూరుకు ఇసుక ధర పోనూ రవాణా ఖర్చులు రూ. 10 వేలకు పైగా తీసుకుంటున్నారు. భీమవరానికి రూ. 8 వేలు, జంగారెడ్డిగూడేనికి తాళ్లపూడి పోలవరంల నుంచి రూ. 7 వేలు, చింతలపూడికి రూ. 10 వేలు, తణుకు, తాడేపల్లిగూడెం, నల్లజర్లకు రూ. 5 వేలు, హనుమాన్‌జంక్షన్‌కు రూ. 11 వేల నుంచి రూ. 12 వేల వరకు అవకాశాన్ని బట్టి అధికంగా వసూలు చేస్తున్నారు. నూతనంగా నిర్ణయించిన ధరలు ఇంకా ఎక్కడా అమలు కావడం లేదు. ఇవి అమలు కావాలంటే అధికారులు కింది స్థాయి నుంచి చర్యలు చేపట్టాల్సిందే.

గతంలోనూ ప్రయత్నాలు

గతంలో కూడా జిల్లాస్థాయి అధికారులు పడవల ద్వారా ఇసుక రవాణాకు సంబంధించి నెల రోజుల కిందట నిర్ణీత ధరలను నిర్ణయించారు. అవి నేటికీ అమలు కాలేదు. తాళ్లపూడి వద్ద యూనిట్ పడవ రవాణా ఎగుమతులు కలిపి ధర రూ. 800, నిడదవోలు వద్దకు యూనిట్ ఇసుక రూ. 750, పడవ ఎగుమతుల ఖర్చులు రూ. 250 కలిపి మొత్తం రూ. 1000ల వరకు మాత్రమే వసూలు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఔరంగబాద్ వద్ద యూనిట్ ఇసుక ధర రూ. 800 మాత్రమే తీసుకోవలసి ఉండగా, రూ. 1200 నుంచి రూ. 1400ల వరకు వసూలు చేస్తున్నారు. ఇటీవల కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి బి. శ్రీనివాసరావు ఆకస్మిక దాడి చేసి ఇసుక అక్రమ వ్యాపారాన్ని అడ్డుకున్నారు. ఇది ఈ ఒక్క ర్యాంపు వద్దే కాదు. జిల్లా అంతటా అక్రమార్కులు తమకు ఇష్టం వచ్చిన ధరను ఇసుక రవాణాకు నిర్ణయిస్తున్నారు.


ఇసుక గుట్టలు

ఏ ర్యాంపు నుంచో..?

ప్రస్తుతం జిల్లా ఇసుక కమిటీ నిర్ణయించిన రవాణా ధరలు ఏ ర్యాంపు నుంచి అమల్లోకి వస్తాయనేది ఎవరికి తెలియని పరిస్థితి. ఎందుకంటే అధికారులు ఆయా పట్టణాలకు చేరే ధరలను మాత్రమే నిర్ణయించారు. జిల్లాలోని 8 ప్రాంతాలకు ధరలను నిర్ణయించారు. అయితే ఇసుక రవాణా ఏ ర్యాంపు నుంచి అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం గోదావరికి వరదనీరు వచ్చి చేరుతుండటంతో ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట నుంచి అదనపు జలాలను విడుదల చేస్తున్నారు. దీంతో గోదావరి దిగువున ఉన్న ర్యాంపులన్నీ మూతపడ్డాయి. ప్రస్తుతం బ్యారేజీ ఎగువ నుంచి పడవల ద్వారా మాత్రమే ఇసుక ఎగుమతులు జరుగుతున్నాయి. ప్రస్తుతం పడవల ద్వారా నిడదవోలు, తాడేపల్లిగూడెం వరకు మాత్రమే ఇసుక రవాణా జరుగుతోంది. వాడపల్లి, ఔరంగబాద్, తాళ్లపూడి వంటి ప్రాంతాల నుంచి మాత్రమే ఇసుక రవాణా జరుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ర్యాంపుల వారీగా రవాణా ధరలను నిర్ణయించి అమలు చేస్తే తప్ప ప్రజలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇసుక అందే పరిస్థితి లేదు.

క్రమంగా ధరలు అదుపులోకి..

ఇసుక రవాణా ధరలు జిల్లాలో క్రమంగా అదుపులోకి వస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు ధరల నియంత్రణ చేపడుతున్నాం. పోలీసుల సహకారం తీసుకుంటున్నాం. ఏలూరులో నాలుగు యూనిట్లకు రూ. 15 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై కూడా దృష్టి సారించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ప్రజలకు ఇసుక చేరేలా చర్యలు తీసుకుంటాం. ఇటీవల తాడేపల్లిగూడెంలో పరిశీలించాం. అక్కడ ట్రాక్టర్ ఇసుకకు రూ. 1500 నుంచి రూ. 1800ల వరకు తీసుకుంటున్నారు. అది నిర్ణీత ధర. అలా జిల్లాలో మిగిలిన ప్రాంతాల్లో కూడా నిర్ణీత ధరలు మాత్రమే వసూలు చేసేలా క్రమంగా చర్యలు చేపడుతున్నాం. గతం కన్నా ప్రస్తుతం చాలా వరకు రవాణా ధరలు తగ్గాయి.

- మోహనరావు, ఏడీ, భూగర్భ గనులశాఖ


ప్రాధాన్య రంగాల అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

ఇసుక మాఫియాపై ఉక్కుపాదం

కలెక్టర్ భాస్కర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇసుక సరఫరా తీరుపై కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఇసుక ధర భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత పంపిణీ విధానాన్ని ప్రారంభించగా కొందరు స్వార్థపరులు రీచ్‌లను స్వాధీనంచేసుకుని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన ధరల ప్రకారం ఇసుకను ఆయా ప్రాంతాలకు సరఫరా చేయాలని, అంతకంటే ఎక్కువ వసూలుచేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమాలు నత్తనడకన సాగితే సహించేదిలేదని కలెక్టర్ భాస్కర్ అధికారులను హెచ్చరించారు. ఎన్‌టీఆర్ జలసిరి, నీరు-చెట్టు తదితర కార్యక్రమాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లాలో భూగర్భజలాల స్థాయిని పెంచడం కోసం వాననీటి పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా చెరువులు, కాల్వల పూడికతీత పనులతోపాటు చెక్‌డ్యామ్‌లు, పంటకుంటల ఏర్పాటు వంటి పనులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇవి అనుకున్నంత స్థాయిలో జరగడంలేదన్నారు. డ్వామా ద్వారా 82, నీటిపారుదల శాఖ ద్వారా 30 చెక్‌డ్యామ్‌ల పనులను సెప్టెంబరు నెలాఖరుకల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎన్‌టీఆర్ జలసిరి ద్వారా 412 వ్యవసాయ బోర్లను ఏర్పాటుచేశామని, వాటికి సోలార్ విద్యుత్తు సదుపాయాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. హనుమాన్‌జంక్షన్ నుంచి రావులపాలెం వరకు జాతీయ రహదారి వెంట మొక్కలు పెంచాలని చెప్పారు.

జిల్లాలో సేంద్రియ ఎరువులతో పంటలను సాగు చేసేవిధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యతరంగాల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా తక్కువ ఖర్చుతో ఏవిధంగా పంటలు పండించవచ్చో రైతులకు తెలియజేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంమేరకు ఐదు వేల ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటుచేయాలని చెప్పారు.

20న 'గీత గర్జన'

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబరు 20న కలెక్టరేట్ వద్ద 'గీత గర్జన' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏపీ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె. నరసింహమూర్తి చెప్పారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏలూరులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో నరసింహమూర్తి మాట్లాడుతూ సంప్రదాయమైన కల్లుగీత వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లుగీత కార్మికులకు రాయితీ రుణాలను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటివరకు అమలుచేయలేదన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలనే డిమాండ్‌తో సెప్టెంబరు 20న కలెక్టరేట్ వద్ద నిర్వహించతలపెట్టిన గీత గర్జన కార్యక్రమానికి జిల్లాలో కల్లుగీత కార్మికులంతా హాజరు కావాలని పిలుపునిచ్చారు. సంఘ నాయకులు బి. ముసలయ్యగౌడ్, కె. పాండు, కె. శ్రీనివాస్, కె. వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి

బధిర విద్యాలయ విద్యార్థులకు వితరణ

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: ఏపూరులోని ఆదిత్య బధిర విద్యాలయ విద్యార్థులకు అప్పనవీడులోని జె.ఎం.జె.జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కె.లూర్థు రెడ్డి, ఏంజిల్ దంపతుల కుమార్తె అర్పిత జన్మదినం సందర్భంగా బుధవారం అన్నదానం నిర్వహించారు. పాఠశాల నిర్వహణార్థం రూ. 3 వేలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎ.వి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాలకు సెలవు

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: చేబ్రోలు వద్ద సోమవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న లంకా సుమంత్ కుమార్ మృతికి సంతాపంగా బుధవారం కైకరం జడ్పీ ఉన్నత పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.

కాలనీల్లో సమస్యల కాపురం

శ్రీపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే

కాలనీలు ఏర్పడి దశాబ్దాలు కాలమవుతున్నా కనీస సదుపాయాలు మెరుగుపడక కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన గ్రామాల పట్ల చూపిన శ్రద్ధ పేదలకోసం నిర్మించిన కాలనీలపట్ల చూపటం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, వీధిదీపాలు వంటి కనీస సౌకర్యాలు కరవవుతున్నాయి. వీటితోపాటు వర్షాకాలంలో దోమలు నివారణ వంటి ప్రజారోగ్య సమస్యలు పరిష్కారానికి చొరవచూపటం లేదని నివాసితులు వాపోతున్నారు.

దెందులూరు నియోజకవర్గం పరిధిలోని 15 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలోని 10 కాలనీల్లో వేలాది మంది ప్రజలు నివసిస్తున్నారు. కాలనీలను అప్పట్లో లోతట్టు ప్రాంతాల్లో నిర్మించటం వల్ల మురుగునీరు, వర్షపునీరు బయటికి పోయే మార్గం లేక రహదారుల మీదకు చేరుతోంది. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటోంది. కొన్ని కాలనీల్లో అయితే అడుగు తీసి అడుగు ముందుకు వేయలేని పరిస్థితి నెలకొంటోంది. మురుగుకాలువలు, రహదారుల సదుపాయం మెరుగుపరచాలని కాలనీవాసులు పాలకులకు, అధికారులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకునే నాథులే లేరని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



శ్రీపర్రు కాలనీలో రహదారి దుస్థితి

శ్రీపర్రు పంచాయతీ పరిధిలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో నేటికీ వర్షపునీరు బయటికి పోయే మార్గం లేదు. వర్షాకాలంలో వర్షాలు కురిసినపుడు కాలనీల్లోని ఇళ్లల్లోకి నీరు చేరుతోంది. ఇళ్లల్లో వాడకపు నీరుకు వర్షపునీరు కూడా తోడుకావటంతో రహదారుల మీదకు చేరుతోంది. కాలనీ గృహాల్లోకి చేరిన నీటిని పాత్రలతో, ఇంజిన్లతో బయటికి తోడుతున్నారు. దీనికితోడు దోమలు సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషపురుగులు సంచరిస్తున్నాయి. గత ఏడాది కాలనీలో ఇళ్లలోకి చొరబడిన తాచుపామును కాలనీవాసులు చంపారు. దీంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇక వీధిదీపాల విషయానికొస్తే వీధిదీపాలు ఎపుడు వెలుగుతాయో ఎపుడు ఆరిపోతాయో తెలియని పరిస్థితి. ఇదే పంచాయతీకి శివారున ఉన్న మహేశ్వరపురం, మానూరు కాలనీల్లో కూడా ఇదే పరిస్థితి. దీనికితోడు ఎపుడో నిర్మించిన కాలనీలు శిథిలావస్థకు చేరాయి. శిథిలమవుతున్న కాలనీ ఇళ్ల స్థానే కొత్తగా గృహాలు నిర్మించుకోవటానికి ఇళ్లు మంజూరు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చాటపర్రు పంచాయతీ పరిధిలోని చంద్రబాబుకాలనీ, ఎస్సీకాలనీల్లో వర్షపునీరు నిలిచిపోతుంటుంది. ఎస్సీకాలనీలో అక్కడక్కడ సిమెంటు రహదారులు ఉన్నా వాటికి ఇరువైపులా మురుగుకాలువల సదుపాయం లేదు. చంద్రబాబుకాలనీలోని ఖాళీస్థలాల్లో వర్షపునీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ఈ కాలనీలో అనర్హులకు స్థలాలు ఉన్నాయని, వాటి స్థానే అర్హులైన కొత్తవారిని ఎంపిక చేసి స్థలాల్లో గృహాలు నిర్మిస్తే చాలావరకు సమస్య తీరుతుందని కాలనీవాసులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పంచాయతీలోని నాయిబ్రాహ్మణకాలనీలో నేటికీ తాగునీటి సమస్య వేధిస్తోంది. కాలనీవాసులు గ్రామంలోని పలు ప్రాంతాలకు వెళ్లి మహిళలు బిందెలతో నీటిని మోసుకుతెచ్చుకుంటున్నారు. డ్రైనేజీ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారు.

గుడివాకలంక, ప్రత్తికోళ్లలంక ఎస్సీ, బీసీకాలనీల్లో కూడా కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తమ సమస్యలను పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటేశ్వరదుర్గాపురంలోని కాలనీ, శివారు మాధవాపురం తదితర కాలనీల్లో నేటికి సమస్యలతో కాలనీవాసులు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి కాలనీల్లో కనీస సదుపాయాలు మెరుగుపరచాలని కోరుతున్నారు.



ప్రిస్కిల్లా సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రభాకర్, కుటుంబ సభ్యులు

ప్రిస్కిల్లాకు నివాళులు

దుగ్గిరాల (పెదవేగి) న్యూస్‌టుడే: ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ తల్లి ప్రిస్కిల్లా (వెంకట సుబ్బమ్మ) నాలుగో వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌తో పాటు తండ్రి కేశవరావు, కుటుంబ సభ్యులు ఆమె సమాధి వద్ద నివాళులు అర్పించారు.



గ్రామస్థుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న డాక్టరు తిరుమలరావు

ఎంఆర్ టీకాలపై పరిశీలన

లక్ష్మీపురం (పెదవేగి) న్యూస్‌టుడే: తట్టు, రూబెల్లా టీకాలు వేయడానికి సంబంధించి ప్రజలకు ముందుగా తెలియచేశారా లేదా అంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టరు తిరుమలరావు ఆరోగ్యశాఖ సిబ్బందిని ప్రశ్నించారు. పెదవేగి మండలం లక్ష్మీపురంలో ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు వేయడానికి ముందు ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు, పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు దీని ప్రయోజనం తెలుపుతూ అవగాహన కల్పించాలన్నారు. దీనిపై మండలంలో ఎటువంటి చర్యలు చేపట్టారంటూ అడిగి వివరాలు తెలుసుకున్నారు. 15 సంవత్సరాల లోపు వయసున్న ప్రతీ ఒక్కరికీ దీనిని అందించాలని సూచించారు. గ్రామస్థులను టీకాలు వేశారా లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ముఖాముఖీలు నిర్వహిస్తున్న ఎంపీపీ బక్కయ్య, అధికారులు

ముగిసిన సోపానం ముఖాముఖీలు

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొద్ది రోజులుగా జరుగుతున్న స్వయం ఉపాధి సోపానం ముఖాముఖీలు బుధవారం ముగిశాయి. డీసీసీబీ ఆర్ఆర్ పేట, సత్రంపాడు బ్రాంచిల పరిధిలో ముఖాముఖీలు జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వారు హాజరయ్యారు. ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, అధికారులు ముఖాముఖీలు నిర్వహించారు.

పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ లారీ డ్రైవరు ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదపాడు మండలం వట్లూరుకు చెందిన పెద్ద రామకృష్ణ లారీ డ్రైవర్‌గా పనిచేస్తుంటారు. ఆయనకు వరలక్ష్మితో పదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె ఉంది. గత కొంతకాలంగా భార్యభర్తల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో భార్య తండ్రి రెండునెలల క్రితం రామకృష్ణతో గొడవపడ్డారు. ఈ నేపథ్యంలో భార్య కుమార్తెతో సహా అదే ఊరిలో ఉన్న తన పుట్టింటికి వెళ్లిపోయింది. బుధవారం భార్యాబిడ్డలను చూద్దామని రామకృష్ణ అక్కడకు వెళ్లగా వారు కనిపించలేదు. దీంతో మనస్తాపం చెందిన రామకృష్ణ ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. స్థానికులు ఆయనను ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనాలు

దెందులూరు, పోతునూరు, ఉప్పుగూడెం, కొవ్వలి (దెందులూరు) న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా బుధవారం గ్రామోత్సవాలు, నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. దెందులూరులో తీన్‌మార్ డప్పులు, నృత్యాలతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి కానుకలు ఇచ్చారు. అనంతరం గోదావరి-ఏలూరు కాలువలో గుండేరు వంతెన వద్ద నిమజ్జనం చేశారు. కొవ్వలిలో వినాయకుని గ్రామోత్సవం తీన్‌మార్ డప్పు వాయిద్యాలతో పాటు యువకుల నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గోదావరి-ఏలూరు కాలువలో దెందులూరు చెక్‌పోస్టు వద్ద నిమజ్జనం చేశారు. చల్లపల్లిలో వినాయకుని 13వ వార్షికోత్సవాలలో భాగంగా గ్రామోత్సవం నిర్వహించారు. కమిటీ సభ్యులు పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. పోతునూరులో వినాయకుని గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. టపాసులు కాలుస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామోత్సవం సాగింది.

వైభవంగా చవితి ఉత్సవాలు

చాటపర్రు (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా గణపయ్యకు ఐదో రోజు పలు చోట్ల విశేష పూజలు చేశారు. అన్నసమారాధనలు, ఊరేగింపులు నిర్వహించారు. చాటపర్రులోని పంచాయతీ కార్యాలయం కూడలిలో నిర్వహిస్తున్న చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి పలు రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ నెల 31న స్వామి వారిని గ్రామవీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. మాదేపల్లి, శ్రీపర్రు, జాలిపూడి, ప్రత్తికోళ్లలంక, గుడివాకలంకల్లో నిర్వహిస్తున్న చవితి ఉత్సవాల్లో స్వామికి పంచాన్నాలు నివేదనలు చేశారు. ప్రసాద వితరణలు చేశారు.



పెదవేగిలో పూజలు చేస్తున్న గ్రామస్థులు



ఉప్పుగూడెంలో వినాయకుని గ్రామోత్సవంలో పాల్గొన్న గ్రామస్థులు



కొవ్వలిలో వినాయకుని గ్రామోత్సవం

పెదవేగి, లక్ష్మీపురం(పెదవేగి) న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని పెదవేగిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీపురంలో అన్నదానం కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. పెదవేగి బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహానికి స్థానికులు ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీపురంలో గణనాథుని నిమజ్జనం పూర్తి చేయడంతో బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	ఫిదా
విజయలక్ష్మివిమ్యాక్స్2	వివేకం
అంబిక లిటిల్	లై
అంబిక డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అంబికామినీ	వివేకం
సత్యనారాయణ మినీ	ఆనందో బ్రహ్మ
సత్యనారాయణ	అర్జున్‌రెడ్డి
సాయిబాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	అర్జునరెడ్డి
క్రాంతి	వీఐపి-2

దెందులూరు

సీసీ రహదారులు, కల్వర్టు ప్రారంభం నేడు

గంగన్నగూడెం (దెందులూరు) న్యూస్‌టుడే: దెందులూరు మండలం గంగన్నగూడెంలో ఈ నెల 31వ తేదీన ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ సీసీ రహదారులు, కల్వర్టును ప్రారంభిస్తారని ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తెలిపారు. అనంతరం మడంల సర్వ సభ్య సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

గ్రామ దర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే

జయపురం (పెదపాడు), న్యూస్‌టుడే: పాతముప్పర్రు నుంచి జయపురం వెళ్లే జడ్పీ రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైందని గ్రామస్థులు తెలిపారు. కనీసం నడిచేందుకు కూడా వీలులేకుండా ఉందని, దీంతో గ్రామంలోకి ఆటోలు కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి మరమ్మతులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై జడ్పీ ఏఈ బాషా మాట్లాడుతూ మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాళ్లపల్లివారిపాలెం, వడ్డిగూడెం: వసంతవాడ-రాజుపేట ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా మారిందని గ్రామస్థులు తెలిపారు. రహదారికి మరమ్మతులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరమ్మతులు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించామని ఆర్అండ్‌బీ ఇన్‌ఛార్జి ఏఈ బి.సాయి సతీష్ తెలిపారు.

గండిచెరువుగట్టు (పెదపాడు), న్యూస్‌టుడే: అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

పెదపాడు: బస్టాండ్‌కూడలిలో వేంచేసి ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం వద్ద పెదపాడు మండల వ్యవసాయ విస్తరణాధికారి శేషగిరిరావు, రజని దంపతులు, కుటుంబ సభ్యులు అందించిన వితరణతో 266 మంది అనాధ వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం చేశారు.

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే

చాటపర్రు చాటపర్రు శివారు తిమ్మారావుగూడెం పాఠశాల ప్రాంగణం చదును చేయటానికి ఉపాధిహామీ పథకంలో నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మాదేపల్లి మాదేపల్లి నుంచి జాలిపూడి వెళ్లే రోడ్డులో (మాదేపల్లి పంచాయతీ పరిధిలో) దట్టంగా ఎదిగిన పిచ్చిమొక్కల నుంచి విషపురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చిమొక్కలు తొలగించి రహదారి మార్జిన్లు పరిశుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు

మల్కాపురం మల్కాపురంరోడ్డులో పోణంగిపుంత వంతెన వద్ద గుంతలు ప్రమాదకరంగా మారాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.





రహదారిపై ఏర్పడిన గొయ్యి (దాచిన చిత్రం) — పూడ్చిన తర్వాత...

గొయ్యి పూడ్చారు

'ఈనాడు' కథనానికి స్పందన

పోతునూరు (దెందులూరు) న్యూస్‌టుడే: రహదారిపై ప్రమాదకరంగా ఉన్న రంధ్రాన్ని రోడ్లు భవనాల శాఖ అధికారులు పూడ్చారు. 'రహదారిపై రంధ్రం: పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 27వ తేదీన వచ్చిన కథనంపై రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించారు. సాగునీటి కాలువ పక్కన పడిన రంధ్రాన్ని పూర్తి స్థాయిలో ఖాళీచేసి అందులో రాళ్లు, తదితరాలు వేసి బలంగా పూడ్చారు. సాగునీటి కాలువ గోడ పక్క నుంచి నీరు ప్రవహించడంతో రంధ్రం పడింది. దీనిని పూర్తిగా తవ్వి పూడ్చారు. ఏఈ శేషకుమార్ పర్యవేక్షణలో పనులు చేశారు. వాహన చోదకులు హర్షం వ్యక్తం చేశారు



సోమవరప్పాడు వద్ద జరిగిన ప్రమాద దృశ్యం

ట్రాలీ బోల్తా : రాకపోకలకు అంతరాయం

సోమవరప్పాడు(దెందులూరు)న్యూస్‌టుడే: దెందులూరు మండలం సోమవరప్పాడు వద్ద పదహారో నెంబరు జాతీయ రహదారి అనుసంధాన రహదారిలో ట్రాలీ బోల్తా పడింది. దీనితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం ఉదయం ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారి నుంచి జాతీయ రహదారిపైకి వెళ్లడానికి అనుసంధాన రహదారికి తిరిగింది. అనుసంధాన రహదారిలో గోతులు ఉన్న విషయం తెలియని లారీ డ్రైవరు అటువైపు పోనిచ్చాడు. దీనితో ట్రాలీ బోల్తాపడి రక్షణ గోడపై పడింది. దీనితో ఈ మార్గంలో రాకపోకలు నిలిచి పోయాయి. ఇప్పటికే ఒకవైపు రహదారిలో హెచ్చరిక చేస్తూ ఎర్ర సూచికలు కట్టారు. రెండో వైపు అడ్డుగా చిన్న చిన్న కర్రలు పెట్టినా వర్షానికి అవి గోతిలోకి కొట్టుకుపోవడంతో వాహన చోదకులు అటువైపు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారు. గోతులు పూడ్చడానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పశువులతోనే మానవ మనుగడ

కొత్తగూడెం (దెందులూరు) న్యూస్‌టుడే: పశువులపైనే మానవుల మనుగడ ఆధారపడి ఉందని దెందులూరు మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు గద్దే సతీష్‌బాబు అన్నారు. ఉత్తరాఖండ్‌లోని జీబీ పంత్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 29, 30 తేదీల్లో జరిగిన సంప్రదాయ వ్యవసాయంలో నూతన పద్ధతులపై జరిగిన జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగుబడులు పేరుతో అంతా రసాయన ఎరువులు, పురుగు మందులు వైపు పరుగులు పెట్టారు. మొత్తం నేలను ఎందుకు పనికిరాకుండా చేశారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో నేల పంటలకు పనికరాకుండా పోయింది. కొన్ని చోట్ల కొంత వరకు భూమి పూర్తిగా పాడవకుండా సేద్యానికి అనుగుణంగా ఉంది. ఇప్పటికైనా మేల్కొని సేంద్రియసాగుపై దృష్టి సారించకపోతే పోతే ఆహార కొరతను ఎదుర్కొంటామన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం మట్టి పరీక్షల ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు మనీషా తివారి చేతుల మీదుగా జ్ఞాపిక అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ సుభాష్ పాలేకర్ తదితరులు పాల్గొన్నట్లు సతీష్‌బాబు తెలిపారు.



మనిషా తివారి నుంచి జ్ఞాపిక అందుకుంటున్న సతీష్‌బాబు

రహదారి ప్రమాదంలో వీఆర్వోకు గాయాలు

దెందులూరు, న్యూస్‌టుడే: పదహారో నెంబరు జాతీయ రహదారిపై దెందులూరు వంతెన వద్ద కారు ఢీకొన్న ప్రమాదంలో కొత్తగూడెం వీఆర్వో గోపీకి గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం కొత్తగూడెం నుంచి దెందులూరు తహశీల్దారు కార్యాలయానికి వస్తున్న దెందులూరు వంతెన వద్ద మలుపు తిరిగే క్రమంలో వెనుక వస్తున్న వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయలైన గోపీని ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. తహశీల్దారు సత్యనారాయణ, ఆర్ఐ రాజారత్నం, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది ఆయనను పరామర్శించారు.

పెదవేగి ఎస్ఐగా క్రాంతి ప్రియ

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగి పోలీసు స్టేషన్ ఎస్ఐగా వి.క్రాంతిప్రియ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన రామకోటేశ్వరరావు బదిలీపై ఏలూరు వెళ్లారు. స్టేషన్ సిబ్బంది ఎస్ఐను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన క్రాంతిప్రియ



సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

సామాజిక తనిఖీల దస్త్రాల నిర్వహణపై శిక్షణ

పెదపాడు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందాలకు ఇచ్చే దస్త్రాలపై శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్తు కార్యాలయంలో ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సిబ్బందికి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న డ్వామా ఈసి వేణుగోపాల్ మాట్లాడుతూ చేపట్టి పూర్తి చేసిన పనుల వివరాలు, ఖర్చు చేసిన నిధులు, కూలీలకు చెల్లింపులు తదితర వివరాలను దస్త్రాల రూపంలో కేంద్ర బృందానికి ఏలా అందించాలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీరూ పంపొచ్చు

మీరు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై స్పందించండి. వాటిని యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తు ంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరిస్తూ.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

దిగువ నంబర్లకు పంపొచ్చు..

దెందులూరు	96767 74888
పెదపాడు	80085 74483



గుండేరు డ్రెయిన్ వద్ద పడిన గండి

డ్రెయిన్‌లో పెరిగిన నీటి ప్రవాహం

దెందులూరు, కొవ్వలి (దెందులూరు) న్యూస్‌టుడే: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొవ్వలి, మొండికోడు డ్రెయిన్‌ల నీటి ప్రవాహం పెరిగింది. సీతంపేట కాలువ పరివాహక ప్రాంతంలో పడిన వర్షంతో పాటు పొలాల నుంచి వృథాగా వస్తున్న నీరు ఆశ్రం ఆసుపత్రి సమీపంలోని లాకుల ద్వారా మొండికోడు డ్రెయిన్‌లోకి వదిలారు. సత్యనారాయణపురం, దెందులూరు పరిసరాల్లో పడిన వర్షం నీరు గుండేరు వంతెన వద్ద కొవ్వలి డ్రెయిన్‌లో కలుస్తుంది. ఈ ప్రాంతంలో నీటి ఉద్ధృతికి ఇక్కడ గట్టుకు గండిపడింది.

సౌభాగ్యలక్ష్మీదేవి ఆలయంలో ప్రభాకర్ పూజలు

వట్లూరు (పెదపాడు), న్యూస్‌టుడే: వట్లూరులోని సౌభాగ్యలక్ష్మీదేవి ఆలయంలో అమ్మవారిని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆ సందర్భంగా ఆలయ సిబ్బంది, తెదేపా నాయకులు చింతమనేనికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన నెహ్రూనగర్‌కాలనీలో పర్యటించారు. యువకులు నిర్వహిస్తున్న గణేష్ మహోత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

AGRIBUSINESS

మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పనిచేసే కర్షక స్మార్ట్ గేర్ వీడర్ (డీజిల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీపై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్ర: రత్నం ఇంజినీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161.

NURSERY

పువ్వులు, పండ్లు, ఇండోర్ & అవుట్‌డోర్ రావి మొక్కలు హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును. వెంకటేశ్వర నర్సరీ, కొయ్యలగూడెం రోడ్, గోపాలపురం. Cell: 83677 87799/ 83677 87798/ 97.

BUSINESS SERVICES

Export-Import Business Training Classes (Batch-122) @ Vijayawada from 8th-10th Sep. Book before 1st Sep. Call: 8106649400

BUSINESS OFFER

గ్లోబల్ శిక్షణ: పేపర్ ప్లేట్, కాండిల్, LED తయారు చేసి ఇంటి నుండి రోజు Rs.2,000- 5000 సంపాదించండి. ముడి పదార్థం ఉచితం. తిరిగి కొనుగోలు ✆ 07210009389, 09818729366.

RK లక్ష్మీబాలాజీ పేపర్ ప్రొడక్ట్స్, జంగారెడ్డిగూడెం. మా వద్ద పేపర్ ప్లేట్స్, బఫే ప్లేట్స్, టేబుల్ రోల్స్ రామెటీరియల్ మిషనరీ లభించును. ✆ 92467 48697, 08821 224631.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం. ప్రముఖ బుక్స్ పబ్లికేషన్ కంపెనీకి ఫ్రాంఛైజీ జిల్లాలు వారీగా కావలెను. Contact Cell: 85018 00808.

EDUCATION

Bharathair University MBA, MCA, M.Sc., (CS & IT), M.A, M.Com., M.Sc.(All Sub) Ph.D, M.Phil, B.Tech, M.Tech, LLB, Diploma, ITI, B.A., B.Com., BBA, BCA, B.Sc.,(CS & IT) B.Lisc, Mlisc, Clise, 10th, Inter. Noble Institute of Education. Training Collage Center, Rajahmundry-01. 0883-2436376, 80083 03655

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

FLAT FOR SALE

1 లక్షకే తూ॥ఫే 2BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో. మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఎవరికైనా!!! ✆ 93937 22222, 93942 36699.

భీమవరం టౌన్ రైల్వేస్టేషన్ దగ్గరలో 2 B/R ప్లాట్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను అన్ని సౌకర్యాలతో అమ్మకం. ✆ 99999 44555.

PLOT FOR SALE

253Sq.Yds in Nidadavole. West Face. 6000/- Per Sq.Yd. Near Bhimunidora Thumu Road. Contact: 9703994466.

నరసాపురం టౌన్, రుస్తుంబాదాలో చర్చి ఎదురుగా వీధిలో చ॥గ॥ 1310, చ॥గ॥ 200 స్థలంలు బ్యాంక్ వేలం ద్వారా తక్కువ ధరకు అమ్మబడును. సం॥ 70130 74801.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్. ✆ 84639 95599.

TO-LET

COMMERCIAL

ఏలూరు – R.R. పేట అతిధి హోటల్ రోడ్ సిండికేట్ బ్యాంక్ ప్రక్కన బిల్డింగ్‌లో ఒక్క పోర్షన్ & 2 షాప్స్ అద్దెకు కలవు. ✆ 94401 80657, 99492 26900.

JOBS

Wanted Fresh Graduates Male below 25. Fluent in English for Post of Medical Rep. Salary + Allowances 18,000/-. Venue On 2-9-17 at Hotel Vishnu Residency, Opp: Ratna palace, Main Road, Rajahmundry. ✆ 92466 71435.

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont: 7893866238.

ప॥గో॥జిల్లా పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి కుక్స్, క్లీనర్స్, వెయిటర్స్ కావలెను. ✆ 98489 84488.

కొత్తగా ప్రారంభించిన కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, టీమ్‌లీడర్స్, అసిస్టెంట్స్ కావలెను. జీతం: 17,000+ OT కలదు. రూం.+భోజనం ఫ్రీ. Cell: 86881 38695.

హైదరాబాదులోని కళాశాలలో క్లీనింగ్ సెక్షన్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. మంచి వేతనము, ఉచిత వసతి & భోజనం కలదు. Ph: 9666654534.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

ఈస్ట్+ వెస్ట్ గోదావరి జిల్లాలలో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు + బైక్. Cont: 9502226489.

ఫైనాన్స్ కం॥లో Sr./Jr. అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. M/F. 7097123016, 7097723016.

ఆదర్శ స్కూలు సజ్జాపురం తణుకు 6th to 8th ఇంగ్లీషు 1st to 5th కంప్యూటర్ బోధించుటకు అర్హులైన అభ్యర్థులు వెంటనే కావలెను. Cont Cell: 98855 66899, Ph: 225327.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥ వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంఛార్జెస్, రిసెప్షనిస్ట్ కావలెను. జీ: 13,000 +OT రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

ప॥గో॥లోని MNC కంపెనీలో పర్మినెంట్ జాబ్స్ (Male) రూం, ఫుడ్ ఫ్రీ. నెలకు 8-16 వేలు ఆపై సంపాదన. Qly: 10th to డిగ్రీ ఆపైన, Age: 18-27. ✆ 90528 88847.

ప॥గో॥జిల్లా ఏలూరులో ప్రముఖ విద్యాసంస్థలో వర్క్ చేయుటకు క్రాఫ్ట్ (అగ్రికల్చరల్) టీచర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 98665 29313.

ప్రముఖ టింబర్ డిపో నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను, వీరవాసరం & పెనుమంట్ర మండలం అభ్యర్థులకు అధిక ప్రాధాన్యత. కాంటాక్ట్: 9666804304.

తణుకు– రాజ్ రెసిడెన్సీ నందు పనిచేయుటకు అనుభవంగల రిసెప్షనిస్ట్ కావలెను. తణుకు పరిసరాల వార్కి ప్రాధాన్యత. సెల్: 86868 68033, 93932 28022.

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

తణుకు–వంశీ హాస్పటల్‌లో పనిచేయుటకు PRO'S కంప్యూటర్ అనుభవం కల్గిన రిసెప్షనిస్ట్, ANMలు మరియు హాస్పటల్ క్లీనింగ్ స్టాఫ్ కావలెను. ఇంటర్వ్యూ: 3-9-17. ✆ 08819-222696, 94931 73664.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥
తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥

ఈ ఏడాది 30 మందికే..!

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు నూతన మార్గదర్శకాలు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది జిల్లాలో కేవలం 30 మందిని మాత్రమే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయనున్నారు. జిల్లాలో ఏటా 70 నుంచి 100 మందికి పైగా ఉపాధ్యాయులను ఉత్తమ అవార్డులకు ఎంపిక చేస్తుంటారు. గతంలో సర్కారుబడుల్లో పని చేసేవారికి మాత్రమే ఈ అవకాశం ఉండేది. కలెక్టర్ భాస్కర్ ప్రత్యేక చొరవతో గత ఏడాది నుంచి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు పొందే అవకాశాన్ని కల్పించారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నప్పటికీ మొత్తం సంఖ్య 30కి మించకుండా ఉండాలనే నిబంధనను కలెక్టర్ విధించారు. ఈ నిబంధనను అనుసరించి జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ఎస్ గంగాభవాని బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 15 మందిని, ప్రైవేటు పాఠశాలల నుంచి మరో 15 మందిని ఎంపిక చేస్తారు. సర్కారు బడుల విభాగంలో ఉపాధ్యాయుల హాజరు శాతం 98 వరకు ఉండాలని, పాఠశాలలలో తప్పనిసరిగా వంటశాల, కిచెన్ గార్డెన్ ఉండాలని, పనిచేసే ప్రాంతంలోనే నివాసం ఉండాలనే నిబంధనలను విధించారు. ప్రైవేటు పాఠశాల విభాగంలో హాజరు శాతం 98 వరకు ఉండటంతో పాటు పనిచేసే ప్రాంతంలోనే నివాసం ఉండాలనే నిబంధనలను విధించారు. వీటిని అనుసరించి జిల్లాలో ఒక్కో డివిజన్ నుంచి ఆరుగురిని మాత్రమే ఎంపిక చేయాలంటూ డీఈవో జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలను ఆయా డివిజన్లవారీగా ఎంపికచేసి సెప్టెంబరు 1వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో అందించాలని ఆదేశించారు. వాటిని పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లతో తుది జాబితాను ప్రకటిస్తామని డీఈవో గంగాభవాని చెప్పారు.

ఉపాధ్యాయ సంఘాల ఆందోళన..

రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ లేనివిధంగా కేవలం పశ్చిమగోదావరిలో మాత్రమే ఉత్తమ ఉపాధ్యాయులుగా కేవలం 30 మందిని మాత్రమే ఎంపికచేయాలని ఉత్తర్వులు జారీచేయడంపట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సుమారు 15 వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా వారిలో కనీసం 100 నుంచి 150 మందిని ఎంపికచేసే అవకాశం ఉండాలనేది ఆయా సంఘాల నాయకులు అభిప్రాయం. కేవలం 30 మందిని మాత్రమే ఎంపిక చేసేలా ఉత్తర్వులు జారీచేయడం ఉపాధ్యాయవర్గాలను అవమానపరడమేనని పేర్కొంటున్నారు.

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 4000
మోడల్(సగటు)	రూ. 2600
కనిష్ఠం	రూ. 1500

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	30–8–17	29–8–17
22 క్యారెట్ల బంగారం	రూ. 28,285	రూ. 27,900
24 క్యారెట్ల బంగారం	రూ. 29,980	రూ. 29,850
వెండి కిలో	రూ. 40,250	రూ. 40,200

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)


(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర 92, రిటైల్ ధర -107, చికెన్ విత్ స్కిన్ - 150, చికెన్ స్కిన్‌లెస్ - 177

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,800
పాత కాయ చిన్నసైజు	5,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	9,000
కొత్త కాయ పెద్దసైజు	9,000
కొత్త కాయ చిన్నసైజు	4,500
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురిడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.105
బొచ్చె	– రూ.110
మోసు	– రూ.60
ఫంగస్	– రూ.65
కొర్రమేను	– రూ.300
పండుగొప్ప	– రూ.350
పీతలు	– రూ.600
వెనామీ రొయ్యలు	
20 కౌంటు	– రూ.710
30 కౌంటు	– రూ.420
40 కౌంటు	– రూ.370
50 కౌంటు	– రూ.320
60 కౌంటు	– రూ.300
70 కౌంటు	– రూ.280
80 కౌంటు	– రూ.230
90 కౌంటు	– రూ.210
100 కౌంటు	– రూ.200

పొగాకు ధరలు



జిల్లాలోని అన్ని పొగాకు వేలం కేంద్రాల్లో బుధవారం జరిగిన పొగాకు అమ్మకాలధరలు కేజీ ఒక్కింటికి రూ.లలో.

వేలం కేంద్రం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర	సగటు ధర
దేవరపల్లి	192	105	165.88
గోపాలపురం	198	100	172.41
కొయ్యలగూడెం	188	108	166.41
జంగారెడ్డిగూడెం–1	195	103	157.92
జంగారెడ్డిగూడెం–2	198	100	163.25



వసతి.. రూ.500: అక్టోబరు 31 నుంచి డిసెంబరు 26 వరకు ఖాళీలున్నాయి.
రూ.100: అక్టోబరు 31 నుంచి డిసెంబరు 26 వరకు ఖాళీలున్నాయి.
రూ.50: ఖాళీలు లేవు. **శ్రీనివాసం(రూ.200):** అక్టోబరు 2, 16, 25 నుంచి డిసెంబరు 26 వరకు ఖాళీలున్నాయి.
దర్శనం.. రూ.300 (శీఘ్ర దర్శనం): సెప్టెంబరు 11 నుంచి 18 వరకు, 20, 21, 22, 25, 26, అక్టోబరు 3 నుంచి 5 వరకు, 9 నుంచి 12 వరకు, 16 నుంచి నవంబరు 30 వరకు ఖాళీలున్నాయి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073
ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com



ఆహ్లాదం.. ఆనందం..!

రంగు రంగుల చేపలు, అలంకరణ చేపలు కనిపిస్తే చాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు రెప్పవాల్చకుండా వాటినే గమనిస్తారు. నీటిలో అవి తిరుగుతుంటే ఆనందిస్తుంటారు. విభిన్న పరిమాణాల్లో గాజు తొట్టెల్లో ఇవి కనిపిస్తుంటాయి. వీటి పెంపకంతో దేశంలో ఏడాదికి రూ.20 కోట్ల వ్యాపారం జరుగుతుందంటే ఆశ్చర్యం కలిగించే అంశమే. అలంకరణ చేపలతో పాటు వాటికి అనుబంధమైన నీటి మొక్కలు, ఏరియేటర్లు, ఫిల్టర్లు, రాళ్లు, బొమ్మలు వంటి వాటిపైనా మంచి వ్యాపారం జరుగుతోంది.

ఉండి, న్యూస్‌టుడే

అలంకరణ చేపలను అమెరికా, జపాన్, శ్రీలంక, సింగ్‌పూర్‌తో పాటు మనదేశం దిగుమతి చేసుకుంటోంది. ప్రపంచ వ్యాప్తంగా 600 రకాల అలంకరణ చేపలుంటే మనదేశంలో సుమారు 100 రకాల జాతులు వినియోగంలో ఉన్నాయి. మన ప్రాంతంలో ఉప్పునీరు, మంచినీరు, సముద్రపు నీటిలో కన్పించే రకరకాల రంగులు, ఆకారాలు కలిగిన చేపలతో రూ.2 వేల కోట్ల రూపాయల ఎగుమతి చేసే సామర్థ్యం ఉందని ప్రభుత్వాలు గుర్తించాయి. మహిళా మత్స్యకారులు/స్వయం సహాయక సంఘ సభ్యులకు రంగుల చేపల ఉత్పత్తి కేంద్రాల స్థాపన కోసం యూనిట్ ధరలో 75 శాతం రాయితీనిస్తూ ప్రోత్సహిస్తోంది. మరెందుకు ఆలస్యం నిరుద్యోగ యువత ఈచేపల పెంపక యూనిట్ల స్థాపనకు ముందుకొస్తే మంచి లాభాలు ఆర్జించే అవకాశం ఉంది.

రంగు చేపల రకాలు



పెరిగే ఆవాసాలను బట్టి వీటిని మంచి నీటిలో, ఉప్పునీటిలో పెంచే రకాలుగా గుర్తించారు. అదేవిధంగా వీటి ప్రత్యుత్పత్తి విధానాన్ని బట్టి రెండు రకాలుగా విభజించారు. వాటిలో గుడ్లు పెట్టేవి, పిల్లలు పెట్టేవిగా ఉన్నాయి.

1. గుడ్లు పెట్టే చేపల్లో : గోల్డ్ ఫిష్, ఏంజిల్స్, గౌరామి, బార్బులు, టైట్రాస్ మొదలగునవి.
2. పిల్లలు పెట్టే చేపల్లో : గప్పీలు, మోలీలు, ప్లాటీలు, స్వోర్డ్‌టైల్స్ తదితర రకాలు ఉన్నాయి.

పెంపక విధానం

అక్వేరియాల్లో అలంకరణ చేపల పెంపకంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి నాణ్యత, పెంపక నాణ్యత ప్రధానమైనది. నీటిలో ప్రాణ వాయువు, ఉష్ణోగ్రత, పీహెచ్‌తో పాటు చేపల ప్రవర్తనను ప్రతీ రోజూ గమనిస్తుండాలి. నీటిలోని విష వాయువులు, ఫిల్టర్లు, నీటి మార్పిడి వంటి అంశాలపై దృష్టి సారించాలి.

- తొట్టెల్లో కుళ్లిన నీటి మొక్కలను ఎప్పటికప్పుడు తీసి వేసి ఏరియేటర్లను తనిఖీ చేసుండాలి. ఆక్వేరియం అద్దాలపై పాకుడు సమస్య తలెత్తకుండా శుభ్రపరస్తుంటే సరిపోతుంది.

అక్వేరియాల్లో నీటి గుణగణాల స్థాయి



- ఉష్ణోగ్రత 24 - 32 సెంటీగ్రేడ్
- పీహెచ్ 7.0- 8.5, కార్బన్ డై ఆక్సైడ్- 5 పీపీఎమ్ కన్నా తక్కువ
- ఆల్కలినిటీ/హార్డ్‌నెస్ 100 పీపీఎమ్
- ఆమ్మోనియా/నైట్రైట్ 0.05 పీపీఎమ్ కన్నా తక్కువ
- ప్రాణవాయువు 5 పీపీఎమ్ కన్నా తక్కువ

మేత యాజమాన్యం.. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు

- మార్కెట్‌లో లభించే మేతలను పొడి రూపంలో ఇవ్వాలి. కావాల్సిన మేతను కణికల రూపంలో తయారు చేసుకోవచ్చు.
- వినియోగాన్ని గమనిస్తూ రోజుకి 2-3 పర్యాయాలు మేత నివ్వాలి.
- ఇతర పెంపక విధానంలోని చేపల మాదిరిగానే ప్రోటోజోవాన్లు, బాక్టీరియా, ఫంగస్, హెల్మింథిన్ వ్యాధులొస్తుంటాయి.

నివారణకు ఫార్మలిన్, పొటాషియం పర్మాంగ నేట్, యాంటి బయోటిక్స్ తదితర మందులు తగిన మోతాదులో వాడాలి.

రాయితీలతో ప్రోత్సాహం

మహిళా మత్స్య కారులు, స్వయం సహాయక సంఘ సభ్యులకు రంగు చేపల ఉత్పత్తి కేంద్రాల స్థాపనకు రూ.లక్ష యూనిట్ ధరలో 75 శాతం రాయితీ ఇస్తోంది. ఔత్సాహికులకు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి సంస్థ (ఎంపెడా) యూనిట్‌కి రూ.40 వేల ఆర్థిక సహాయాన్నిస్తోంది. ఎన్‌ఎఫ్‌డీబీ ద్వారా ఇంటి పెరట్లో హేచరీ ఏర్పాటు చేస్తే రూ.1.50 లక్షలు మంజూరు చేస్తోంది. ఇందులో 50 శాతం రాయితీ ఉంది. ఆక్వేరియం తయారీ యూనిట్ ఏర్పాటుకు రూ.లక్ష వ్యయంలో 50 శాతం మహిళా మత్స్య సహకార సంఘ సభ్యులకు రాయితీ ఇస్తారు. ఇతరులకు 25 శాతం రాయితీ అందిస్తారు. కాకినాడలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీలో శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. నిరుద్యోగ యువత ఆక్వేరియం యూనిట్ల స్థాపనతో ఉపాధి లభిస్తుంది. **- డాక్టర్ ఫణిప్రకాష్, డీడీ, మత్స్యశాఖ, భీమవరం**



- భీమవరంలోని జువ్వలపాలెం రోడ్డులో ఉన్న ఒక మందుల దుకాణంలో, ఏలూరులోని మరో దుకాణంలో నిషేధిత ఔషధాల నిల్వలు భారీగా ఉన్నట్లు ఔషధ నియంత్రణ మండలి అధికారులు గుర్తించి ఆ రెండు దుకాణాల అనుమతులను రద్దు చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో పట్టుబడిన గంజాయి అక్రమ రవాణా దారులు ఇచ్చిన సమాచారం మేరకు భారీగా నిషేధిత ఔషధాలు జిల్లాలోని ఈ రెండు దుకాణాల్లో బయటపడ్డాయి. కేవలం ఆరు నెలల వ్యవధిలో 17 వేల బాక్సుల కోడెక్స్ దగ్గు మందు సీసాలు విక్రయించినట్లుగా అధికారులు గుర్తించారు.
- వైద్యుల ధ్రువీకరణ లేకుండానే అన్ని రకాల మందులు విక్రయిస్తున్నారన్న కారణంతో ఇటీవల లింగపాలెం, ధర్మాజీగూడెం గ్రామాల్లోని రెండు మందుల దుకాణాలపై ఔషధ యంత్రణ మండలి అధికారులు దాడులు నిర్వహించి వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా 90 శాతం మందుల దుకాణాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది.



మందుల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న అధికారులు (దాచిన చిత్రం)

మందులోళ్లు.. మాయగాళ్లు..!

- జిల్లాలో ఔషధ దుకాణాలపై కొరవడిన నియంత్రణ
- వైద్యుల ధ్రువీకరణ లేకుండానే అమ్మకాలు
- బిల్లులు లేకుండానే వినియోగదారుల జేబుకు చిల్లు
- ధనార్జనే ధ్యేయంగా అక్రమాలు

జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, న్యూస్‌టుడే

జనం పాలిట సంజీవనిగా సేవలు అందించాల్సిన ఔషధ రంగం అక్రమ ఆదాయం కోసం అడ్డదారులు తొక్కుతోంది. జిల్లాలో ఔషధ వ్యాపారుల పరిస్థితి 'దొరికితే దొంగలు.. దొరక్కపోతే దొరలు' అన్న చందంగా ఉంది. జిల్లా వ్యాప్తంగా 90 శాతం మందుల దుకాణాల్లో బిల్లులు లేకుండానే విక్రయాలు సాగుతున్నాయి. వీటికి తోడు వైద్యుల ధ్రువీకరణ లేకుండానే మందులు ఇచ్చేస్తున్నారు. నిషేధిత, నాణ్యత లేని ఔషధాల నిల్వలు, విక్రయాలకు అనుమతులు లేని శ్యాంపిల్స్ అమ్మకాలతో జిల్లా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. మందుల దుకాణాలపై నియంత్రణ లేకపోవడం, తరచూ తనిఖీలు నిర్వహించకపోవడం తదితర కారణాలతో జిల్లా వ్యాప్తంగా మందుల దుకాణాల్లో అక్రమాలకు అడ్డు లేకుండా పోతోంది. గ్రామాలు, పట్టణాల్లో వైద్యులకు, మందుల దుకాణదారులకు ఉన్న ఒప్పందాల మేరకు నాణ్యత లేని మందుల విక్రయాలూ జిల్లాలో 70 శాతంపైగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో పరిస్థితిపై 'ఈనాడు- ఈటీవీ' పరిశీలన చేసింది...

ఇష్టానుసారం అమ్మకాలు...

అమ్మిన మందులకు బిల్లులు రాయరు... కొనుగోలు చేసిన వారికీ బిల్లులు ఇవ్వరు.. వైద్యుల ధ్రువీకరణ అసలే అవసరం లేదు.. వైద్యులు రాసినవి ఇవ్వకుండా ఇవీ అవే మందులంటూ అమ్మేస్తారు.. పేరున్న కంపెనీల పేర్లకు దగ్గరగా ఉన్న కంపెనీల మందులు అధికంగా వినియోగిస్తారు.. ఇదీ జిల్లాలో మందుల దుకాణాల పరిస్థితి.. జిల్లా ప్రజల దుస్థితి.. రోగ నివారణిగా పనిచేయాల్సిన మందులు అపాయాన్ని, ఆర్థిక భారాన్ని తెచ్చిపెడుతున్నాయి. కేంద్ర నిషేదాజ్ఞలు బేఖాతరు చేస్తూ జిల్లాలో నకిలీ సిరప్‌లు, సిరాజిల్‌కోల్డ్, కోల్డ్‌యాక్ట్, కోల్డ్‌ఫ్రీ, సిట్రుట్రామైన్ వంటి అనేక మందులను దుకాణదారులు నిబంధనలకు విరుద్ధంగా విక్రయించేస్తున్నారు.

దాడులు జరుగుతున్నా అదే తీరు...

జిల్లాలోని మందుల దుకాణాలను తనిఖీ చేసేందుకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, తణుకు, భీమవరం, కొవ్వూరు పరిధిలో అయిదుగురు ఔషధ తనిఖీ అధికారులు ఉన్నారు. భీమవరం తనిఖీ అధికారి పదోన్నతిపై వెళ్లడంతో స్థానం భర్తీ కావాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న దుకాణాలపై తనిఖీ అధికారులు నిత్యం దాడులు నిర్వహిస్తున్నా దుకాణదారుల తీరులో మార్పు కనిపించడం లేదు. గడిచిన ఏడాది కాలంలో జిల్లాలో మందుల దుకాణాలపై అధికారులు 3020 తనిఖీలు చేసి 162 నమూనాలను సేకరించి నాణ్యత పరిశీలనకు విజయవాడలోని ల్యాబ్‌కు పంపారు. వీటిలో 2 మందులు నాణ్యత లేనివి గుర్తించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయిస్తున్న 74 దుకాణాల అనుమతులు రద్దు చేసి 9 దుకాణాల్లోని స్టాకును సీజ్ చేశారు. తనిఖీల్లో ఏడాదిలో రూ.7,81,319 విలువైన మందులను అధికారులు సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని, నిషేధిత మందులు విక్రయించిన కేసుల్లో 73 దుకాణాలకు సబంధించిన కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. మరో 38 దుకాణాల కేసులు అధికారుల పరిశీలనలో ఉన్నాయి.

కోట్లలో వ్యాపారం...

జిల్లా వ్యాప్తంగా సుమారు 2,200 మందుల దుకాణాలు ఉన్నాయి. వీటిలో 75 శాతం దుకాణాలు ఆయా ఆసుపత్రులకు అనుబంధంగానే నిర్వహిస్తున్నారు. రోజుకు రూ.190 కోట్ల మేర మందుల విక్రయాలు జిల్లాలో జరుగుతున్నట్లు అంచనా. డ్రగ్ అండ్ కాస్మొటిక్ చట్టం ప్రకారం దుకాణాల్లో డిఫార్మసీ చదివిన గుర్తింపు పొందిన ఫార్మసిస్టులు మాత్రమే మందులు విక్రయించాల్సి ఉన్నా జిల్లాలో 65 శాతం ఫార్మసిస్టుల సర్టిఫికెట్లతో వేరే వ్యక్తులు విక్రయాలు కొనసాగిస్తున్నారు. సాధారణ మార్కెట్లో ధరలతో పోల్చితే 70 శాతం తక్కువ ధరలకు జనరిక్ దుకాణాల్లో మందులు లభ్యమౌతున్నా వాటిని ప్రైవేటు వైద్యులు సూచించడం లేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో జిల్లా వాసులు ప్రైవేటు దుకాణాలకు అలవాటు పడుతున్నారు. భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో మత్తును కలిగించే దగ్గు మందు సీసాలు, నీరసం తగ్గించే ఎల్డ్రవిట్ ఇంజెక్షన్లు, ఫోర్ట్‌మిన్ ఔషధాలను అధికంగా విక్రయిస్తున్నారు.


నిబంధనలకు పాతర...

2017లో భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ డ్రగ్ అండ్ కాస్మొటిక్ చట్టం 1940లోని సెక్షన్ 26ఎ ప్రకారం 444 రకాల ఔషధాల తయారీ, విక్రయాలను నిరోధించింది. వీటిలోని పలు రకాలను జిల్లాలోని మందుల దుకాణదారులు అమ్మకాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. డ్రగ్ అండ్ కాస్మొటిక్ చట్టం 1940 ప్రకారం నిషేధిత, గడువు పూర్తయిన మందుల విక్రయాలకు పాల్పడితే రూ.10లక్షల వరకు అపరాధ రుసుముతో పాటు జైలు శిక్షలు విధిస్తారు. ఔషధ నియంత్రణ మండలికి లోబడి మందుల దుకాణాల్లో పాటించాల్సిన నిబంధనలను దుకాణదారులు పాటించడం లేదు. మందులు కొనుగోలు చేసిన వ్యక్తులకు బిల్లు ఇవ్వాలని నిబంధన ఉన్నా 90 శాతం దుకాణాల్లో అది అమలు కావడం లేదు. వైద్యుల ధ్రువీకరణ లేకుండా విక్రయానికి అనుమతులు లేని మందులు సైతం జిల్లాలోని కళాశాల యువకులకు దుకాణదారులు అమ్మేస్తున్నారు.

నియంత్రణ లేమితోనే

మందుల దుకాణాల్లో ప్రధానంగా అయిదు విధాలుగా నిబంధనల అతిక్రమణకు తెరతీస్తున్నారు. 1.నకిలీ, తక్కువ నాణ్యత కలిగిన మందుల విక్రయాలు, 2.ఆయా కంపెనీల నుంచి వచ్చిన శ్యాంపిల్స్ మందులను ప్రజలకు విక్రయించడం, 3.నిషేధం అమలులో ఉన్న మందులు, వైద్యుల ధ్రువీకరణ(ప్రిస్క్రిప్షన్) లేకుండా మందుల విక్రయాలు, 4.అధిక ధరలకు అమ్మకాలు, 5.గడువు తీరిన ఔషధాలను విక్రయించడం... ఇటువంటి చర్యలను జిల్లాలోని ఔషధ నియంత్రణ మండలి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంది. దుకాణాల్లో విక్రయించే మందుల నాణ్యతపై అనుమానాలు ఉంటే సంబంధిత ఔషధ పర్యవేక్షణ అధికారికి ఫిర్యాదు చేయాలి. అధికారులు ఆ మందుల నాణ్యత పరిశీలనకు పంపి, తగు చర్యలు తీసుకుంటారు. అయితే జిల్లా వ్యాప్తంగా సరిపడినంత సిబ్బంది లేకపోవడం, దాడులు జరిగిన సమయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వంటి పలు కారణాలతో దుకాణదారులపై అధికారుల నియంత్రణ కొరవడింది. దీంతో పలు దుకాణాల్లో నిబంధనలు అతిక్రమించి ప్రజల ప్రాణాలతో నిర్వాహకులు చెలగాటమాడుతున్నారు.

కఠిన చర్యలు...



జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. తరచూ జిల్లా వ్యాప్తంగా దుకాణాలపై దాడులు, తనిఖీలు చేస్తున్నాం. మందులు కొనుగోలు చేసిన ప్రతి వ్యక్తి ఖచ్చితంగా బిల్లు అడిగి తీసుకోవాలి. బిల్లులు పొందడం వలన అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. నిషేధిత, గడువు తీరిన మందులు విక్రయిస్తే దుకాణాల అనుమతులు రద్దు చేసి కేసులు నమోదు చేస్తాం. మందుల దుకాణాల్లో నిబంధనలు పాటించకుంటే నేరుగా ప్రజలు అధికారులకు సమాచారమివ్వచ్చు.

- వి.విజయశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్, ఔషధ నియంత్రణ మండలి

ఏకోపాధ్యాయ.. వెతలు ఇన్నిన్ని కాదయా..!



నిడమర్రు, న్యూస్‌టుడే

జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు : 2510

ఏకోపాధ్యాయ పాఠశాలలు : 91

పాఠశాలకు వచ్చే విద్యార్థి ప్రతి తరగతిలో కనీస సామర్థ్యాలు సాధించాలి. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలి. కిచెన్‌గార్డెన్‌లు పెంచాలి. మండల కార్యాలయాలకు ఇవ్వాల్సిన నివేదికలు సకాలంలో పంపాలి. వీటితో పాటు ఎస్ఎంసీ, పీటీఏలు ఏర్పాటు చేసి వివరాలు యాప్‌లలో నమోదు చేయాలి... మధ్యాహ్న భోజనం వివరాలు ఏరోజు కారోజు యాప్ ద్వారా పంపాలి... ఇవి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అమలు చేయాల్సిన ముఖ్యమైన అంశాలు. ఇంత వరకూ బాగానే ఉంది. ఇవన్నీ సక్రమంగా అమలు చేయాలంటే కనీసం ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలి, పాఠశాలలో ఒక్కరు మాత్రమే ఉన్న పాఠశాలల్లో ఇవన్నీ అమలు చేయాలంటే సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. ఒక పక్క విద్యా బోధన చేయాలో మరో వైపు ఈ పనులన్నింటిని చేయాలో తెలియక పలువురు ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారు. ఈ పరిస్థితి జిల్లాలో చాలా మండలాల్లో ఉంది. ముఖ్యంగా రవాణా సౌకర్యాలు అందుబాటులో లేని పాఠశాలల్లో ఇలాంటి సమస్యలు ఉన్నాయి. ఉపాధ్యాయులు బదిలీపై రాకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది.

తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో 1 నుంచి 5 తరగతులు బోధించటానికి ఒక్కరు మాత్రమే ఉంటే ఆ పాఠశాలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేక ఈ సంవత్సరం 60 పాఠశాలలు మూతపడ్డాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఉంటే మళ్లీ సంవత్సరం కూడా ఇవి మూతపడే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితి నుంచి గట్టెక్కించాల్సిన పరిస్థితి విద్యాశాఖపై ఉంది.

ఖాళీలు ఎక్కువ చూపడంతో..

గత నెలలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో దరఖాస్తులు చేసుకున్నవారు తక్కువగా ఉండగా ఖాళీలు మాత్రం ఎక్కువగా చూపారు. ఫలితంగా పలువురు తాము కోరుకున్న చోటుకు బదిలీలపై వెళ్లిపోయారు. ఫలితంగా సంబంధిత పాఠశాలల్లో ఖాళీలు భర్తీ కాలేదు. దరఖాస్తు చేసుకున్న వారు ఎంత మంది ఉంటే ఖాళీలు కూడా అన్ని మాత్రమే చూపితే జిల్లాలో పలు పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలే అవకాశం ఉండేది కాదు.

- ఉంగుటూరు నియోజకవర్గంలో 161 ప్రాథమిక పాఠశాలలు ఉండగా వీటిలో 26 పాఠశాలల్లో కేవలం ఒక్కరు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. ఉంగుటూరులో 13, గణపవరంలో 5, భీమడోలులో 1, నిడమర్రు మండలంలో 8 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి.
- నిడమర్రు మండలంలో 8 ఏకోపాధ్యాయ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయినిలు ఉండడం విశేషం. తోకలపల్లి నెం.2 పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకూ 54 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ కేవలం ఒక్క ఉపాధ్యాయిని మాత్రం ఉన్నారు.

పెరుగుతున్న ఒత్తిడి



మాపాఠశాలలో 54 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ బోధించడానికి నేను మాత్రమే ఉన్నాను. వీరికి పాఠాలు చెబుతూ మరో వైపు వివిధ రకాల యాప్‌లలో సమాచారం పెట్టటానికి చాలా ఇబ్బందిగా ఉంది. విద్యార్థులను ఇంటింటికీ తిరిగి పాఠశాలలో చేర్పించామని ప్రచారం చేశాం. పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు న్యాయం చేయలేకపోతున్నాం.

-జరీన్, ఉపాధ్యాయిని తోకలపల్లి నెం.2 ప్రాథమిక పాఠశాల

జిల్లా అధికారులకు వివరించాం

సమస్యను జిల్లా అధికారులరు వివరించాం. ప్రస్తుతం ఒక్కరు మాత్రమే పనిచేసే ఉపాధ్యాయులు ఎవరైన సెలవు పెడితే సమీప పాఠశాలల ఉపాధ్యాయులను పంపుతున్నాం.


-వంగపండు నరసింహామూర్తి, ఎంఈవో నిడమర్రు

విద్యుత్తు రుసుముల చెల్లింపులను మరింత సులభతరం చేసే దిశగా తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) కొత్తగా రెండు మొబైల్ యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో 13 లక్షల మంది విద్యుత్తు వినియోగదారులు ఉన్నారు. వీరంతా గతంలో ఈఆర్‌సీ కేంద్రాల ద్వారా బిల్లులు చెల్లించేవారు. తరువాత సంస్థ వెబ్‌సైట్ ద్వారా, ఆన్‌లైన్, మొబైల్ యాప్‌ల ద్వారా ఇంటి నుంచే బిల్లులు చెల్లించే సదుపాయాన్ని ఈపీడీసీఎల్ కల్పించింది. తాజాగా మరో రెండు యాప్‌ల ద్వారా కూడా బిల్లులు చెల్లించే సదుపాయం కల్పించింది. వీటి వివరాలు ఇలా ఉన్నాయి.

-ఏలూరు నగరం, న్యూస్‌టుడే

చెల్లింపులు ఇక చకచకా..!

విద్యుత్తు బిల్లుల కోసం రెండు కొత్త యాప్‌లు




యూపీఐ భీమ్ యాప్..



భీమ్ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని బ్యాంకు ఖాతా నెంబరును నమోదు చేసుకోవాలి. ఈపీడీసీఎల్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ 'బిల్ పేమెంట్' విభాగంలో ఉన్న యూపీఐ భీమ్ ద్వారా సర్వీసు నెంబరును నమోదు చేయాలి. తద్వారా బిల్లు వివరాలు వస్తాయి. వినియోగదారులు చరవాణి సంఖ్య, వర్చువల్ పేమెంట్ అడ్రస్ నమోదు చేయాలి. వినియోగదారుని తాలూకా భీమ్ యాప్‌లో కన్ఫర్మేషన్ రిక్వెస్ట్ వచ్చిన తర్వాత బిల్లు చెల్లించాలి.


భారత్ క్యూఆర్ యాప్..



చరవాణిలో భారత్ క్యూఆర్ పేమెంట్ విధానమున్న బ్యాంక్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. www.apeasternpower.com ద్వారా చెల్లించాల్సిన బాకీ మొత్తాన్ని చూసుకుని బిల్ డెస్క్ పేమెంట్ గేట్‌వే ద్వారా పేమెంట్ ఛానల్ జాబితాలో భారత్ క్యూఆర్‌ను ఎంపిక చేసుకోవాలి. డైనమిక్ క్యూఆర్ జనరేటర్ అయిన తర్వాత భారత్ క్యూఆర్‌ను బ్యాంకు మొబైల్ యాప్‌తో స్కాన్ చేయాలి. బ్యాంక్ యాప్‌లో కన్ఫర్మేషన్ రిక్వెస్ట్ వచ్చిన తర్వాత చెల్లింపులు చేయాల్సి ఉంటుంది.

గతం నుంచి ఉన్నవి..

విద్యుత్తు బిల్లుల చెల్లింపుల కోసం ఈపీడీసీఎల్ గతం నుంచి ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. వీటి వివరాలు ఇలా ఉన్నాయి.



మొబైల్ యాప్

వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ప్లేస్టోర్ నుంచి ఈస్టర్ పవర్ అనే యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీనిలో వినియోగదారులు తమ సర్వీస్ నెంబర్లను రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేసి బిల్లుపై ఉన్న 16అంకెల సర్వీస్ నెంబరును, ఆధార్ నెంబరును, ఐడీలను నమోదు చేయాలి. తర్వాత బిల్‌పే పైక్లిక్ చేసి డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా గానీ, నెట్‌బ్యాంకింగ్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చు.

ప్రాంతాల వారీగా అధికారులు..

యాప్‌ల ద్వారా బిల్లులు చెల్లించడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత ప్రాంత అధికారికి ఫోన్‌చేసి సంప్రదించవచ్చు. ప్రాంతాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.

ప్రాంతం	ల్యాండ్‌లైన్ నెంబరు	ఏఏవో మొబైల్ నెంబరు
ఏలూరు-టౌన్	08812-230229	9440812802
ఏలూరు-రూరల్	08812-232859	9440812803
తాడేపల్లిగూడెం	08818-221445	9440812808
తణుకు	08819-223370	9440812807
నిడదవోలు	08813-221365	9440812806
భీమవరం	08816-221484	9440812804
పాలకొల్లు	08814-224670	9440812805
జంగారెడ్డిగూడెం	08812-223073	9491049801



ఇ- పాస్

ఇ- పాస్(స్వైపింగ్‌మెసీన్)ల ద్వారా వినియోగదారులు తమ వద్దగల డెబిట్ కార్డులను వినియోగించుకుని విద్యుత్తు బిల్లులను ఈఆర్‌వోలలో గానీ, బిల్లు కలెక్టర్ల వద్ద గానీ చెల్లించవచ్చు.

నెట్‌బ్యాంకింగ్



వినియోగదారులు తమ నెట్ బ్యాంకింగ్ ఖాతాల ద్వారా బిల్లులను చెల్లించవచ్చు. ఖాతా ఉన్న బ్యాంక్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి బిల్ పేమెంట్ ఆప్షన్‌లో 'ఎలక్ట్రిసిటీ బిల్ పేమెంట్' ఆప్షన్‌ను ఎంచుకుని తరవాత విద్యుత్తు సర్వీస్ నెంబరుని ఎంటర్ చేసి బిల్లు మొత్తం చెల్లించవచ్చు.

ఈపీడీసీఎల్ వెబ్‌సైట్

వినియోగదారులు www.apeasternpower.com వెబ్‌సైట్ తెరిచి 'పేబిల్ ఆన్‌లైన్'పై క్లిక్‌చేసి కూడా బిల్లులు చెల్లించవచ్చు. దీనిలో రిజిస్టర్డ్, అన్ రిజిస్టర్డ్ వినియోగదారులు డెబిట్, క్రెడిట్ కార్డులు, నెట్‌బ్యాంకింగ్, ఇ-వాలెట్‌ల ద్వారా బిల్లులు చెల్లించవచ్చు.

ఆంధ్రాబ్యాంకు ఏటీఎం: వినియోగదారులు ´మకు సమీపంలో ఆంధ్రాబ్యాంకు ఏటీఎంల ద్వారా కూడా తమ విద్యుత్తు బిల్లులను చెల్లించవచ్చును.

సద్వినియోగం చేసుకోవాలి

విద్యుత్తు రెవెన్యూ వసూళ్లను సరళతరం చేయడానికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) కొత్తగా రెండు యాప్‌లను అందుబాటులోకి వచ్చింది. ప్రజలు తమ చరవాణి నుంచే తేలిగ్గా బిల్లులు చెల్లించవచ్చు. ఇప్పటికే ఆనలైన్ సేవలకు ఆదరణ పెరిగింది.

- చింతా సత్యనారాయణరెడ్డి, పర్యవేక్షకుడు, ఏలూరు సర్కిల్, ఏపీ ఈపీడీసీఎల్




జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
- గౌతమ బుద్ధుడు





వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ మరి పేరేంటీ? ఊరేంటీ?

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ మరి మనం చూడలేమా?

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

- డి. శ్రీలత, హైదరాబాద్

....

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


- మా.శ్రీ. రాజు, పాల్వంచ




తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


- ఆర్. శ్యామల, హైదరాబాద్

కవలలేరి?









సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.


2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు: 1. హంస 2. కోతి 3. ఎలుక 4. పాము 5. గుడ్లగూబ 6. గాడిద

దారేది?





జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరీత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

గ్రామం మధ్యలో నుంచి జాతీయరహదారి, రైల్వేలైను, గ్రామంలో రెండు ఆర్ అండ్ బీ రహదారులు, ఓ రైల్వే స్టేషను. ఇన్ని సదుపాయాలు ఉన్న ఓ గ్రామం అభివృద్ధి చెందుతుందని ఊహిస్తాం. అభివృద్ధి మాట అలా ఉంచితే ఇన్ని వనరులు ఉండడమే ఆ గ్రామానికి శాపంగా మారింది. ఆ గ్రామం ఏదో కాదు మున్సిపాలిటీగా ఎంపిక కావడానికి అన్ని అర్హతలు ఉన్న ఆకివీడు.



మురుగు పేరుకుపోయిన కాలువలు

- అధ్వానంగా రహదారులు, పారిశుద్ధ్య వ్యవస్థ
- ఎన్నెన్నో వనరులు... ఎవరికీ పట్టని కష్టాలు
- అంచనాలు సిద్ధం.. నిధులదే ఆలస్యం

ఆకివీడు... అవస్థలు చూడు

భీమవరం; ఆకివీడు, న్యూస్‌టుడే:

జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన పంచాయతీల్లో ఆకివీడు ఒకటి. వందేళ్ల చరిత్ర కలిగిన పంచాయతీగా వ్యాపార, వాణిజ్య పరంగా అభివృద్ధి చెందినా కనీస మౌలిక వసతుల కల్పనలో ఎంతో వెనకబడి ఉంది. ఈ కారణంగా ఇక్కడ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. సరైన రహదారి సౌకర్యం లేదు. ఉన్నా వర్షం వస్తే ముంపు. ఎండకాస్తే దుమ్ము దూళి. ఇక డ్రైనేజీల సమస్య ఎంత తక్కువ చెబితే అంత మంచిది అన్నట్లు తయారైంది ఈ గ్రామ పంచాయతీ పరిస్థితి.

కృష్ణా జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లాలోకి వచ్చేటప్పుడు మొట్టమొదట గ్రామం ఇది. కృష్ణా జిల్లా సరిహద్దులో ఉండడం, కొల్లేరు పక్కనే ఉండడంతో ఈ దశాబ్ద కాలంలో ఆకివీడు బాగా అభివృద్ధి చెందింది. పాలకొల్లు నుంచి పామర్రు వెళ్లే జాతీయరహదారి-165 ఈ గ్రామం మీద నుంచే వెళ్తోంది. జాతీయరహదారి అంటే సుందరంగా ఉంటుందని అందరూ ఊహిస్తారు. నాలుగులైన్ల మధ్య విభాగిని ఉంటుందని అనుకుంటారు. పేరుకు జాతీయ రహదారే కానీ చాలా అధ్వానంగా ఉంటుంది. వర్షం వస్తే బురదమయంగా మారింది. ఎండకాస్తే దుమ్ముధూళితో నిండిపోతోంది. ఈ మార్గంలో వెళ్లాలంటే హడలెత్తిపోతున్నారు. దుమ్ము బారి నుంచి తప్పించుకోవడం కోసం ముఖాలకు వస్త్రాలు కట్టుకుని ప్రయణిస్తున్నారు. ఈ జాతీయ రహదారి పలుచోట్ల రాళ్లు తేలిపోయి గోతులమయంగా మారిపోయింది. రహదారివిస్తరణలో ఈ గ్రామం నుంచి బైపాస్ నిర్మించేందుకు జాతీయరహదారి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. నీరు వెళ్లే మార్గం వెళ్లే మార్గం లేకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని జాతీయరహదారి ఇంజినీరింగు విభాగ అధికారులు చెబుతున్నారు.

గ్రామం మీదుగా రెండు రోడ్లు-భవనాలశాఖ రహదారులు ఉన్నాయి. సిద్ధాపురం వెళ్లే రహదారి అందులో ఒకటి. పూర్తిగా దెబ్బతింది. వర్షం పడితే బురదమయంగా మారిపోతోంది. ఈ రహదారి వెంబడి వెళ్లడమంటే సాహసం చేయడమే. రాళ్లు తేలిపోయి ప్రమాదకరంగా మారిపోయింది. రెండోది గుమ్ములూరు వెళ్లే రహదారి దీనిపరిస్థితి అంతంత మాత్రమే. ఈ రెండు వెంబడి ఉన్న డ్రైనేజీలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగానే ఈ పరిస్థితి తలెత్తింది. జాతీయరహదారి, ఆర్ అండ్ బీ రహదారులు వెంబడి డ్రైనేజీ నిర్మాణానికి రూ. 2.85 కోట్లతో అంచనాలు తయారు చేసి పంపించారు. నిధుల మంజూరుకోసం వేచి చూస్తున్నారు.

పంటకాలువలే.. మురికికూపాలు. ఆకివీడు గ్రామం మీదుగా మూడు పంటకాలువలు ప్రవహిస్తున్నాయి. అవి గంగానమ్మకోడు, మూలలంకబోదె, అందేవారి బోదె. ఈ కాలువల గుండా ఒకప్పుడు స్వచ్ఛమైన నీరు పారేది. ప్రస్తుతం మురికి కూపాలుగా మారిపోయాయి. గ్రామప్రజలు వాడిపారేసే ప్లాస్టిక్‌వ్యర్థాలతో ఈ కాలువలు నిండిపోతాయి. ఈ కాలువల పక్కనే అనేకమంది నివాసం ఉంటున్నారు. కాలువల నుంచి తట్టుకోలేనంత దుర్గంధం వెదజల్లుతోంది. ఈ కాలువల పక్క నివాసం ఉండే ప్రజలు డేరాలు కట్టుకుని నివాసం ఉంటున్నారు. గత పంచాయతీ ఎన్నికల సమయంలో డ్రైనేజీలకు రెండు పక్కల గట్టు నిర్మించి, పైన స్లాబుతో మూసేందుకు చర్యలు చేపడతామని ప్రస్తుతంగా సర్పంచిగా ఉన్న వ్యక్తి వాగ్దానం చేశారు. ఈ హామీ కార్యరూపం దాల్చలేదు. ప్రతిపాదనలు మాత్రం పంపించారు.

రూ. 8 కోట్లతో అంచనాలు తయారు చేశారు. నిధులు మంజూరుకోసం వేచి చూస్తున్నారు.

రూ. 2.5 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం: ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ గ్రామంలో రూ. 2.5 కోట్లతో ఉపాధి హామీ పథక మ్యాచింగు గ్రాంటు నిధులతో సీసీరోడ్లు నిర్మించారు. గ్రామం మొత్తం 4.5 కిలోమీటర్ల మేర ఈ రహదారులు నిర్మించారు. ఇంకా కోటి రూపాయల విలువ చేసే పనులు చేయాల్సి ఉంది. పంచాయతీ సాధారణ నిధులు రూ. 60 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించిన చోట డ్రైనేజీ నిర్మించారు. అంతర్గత రహదారుల నిర్మాణం బాగానే ఉన్నా ప్రధాన రహదారులే అధ్వానంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే గ్రామంలో ఓ ప్రజాప్రతినిధి నివాసం ఉండే వీధి మాత్రం చాలా సుందరంగా ఉంది. మిగతా చోటకూ.. ఈ వీధికి పొంతనే లేదు. ఈ ప్రజాప్రతినిధులు తాము నివాసం ఉండే ప్రాంతానికి అత్యధిక నిధులు వెచ్చించి సుందరంగా తీర్చిదిద్దుకున్నారని మిగతా గ్రామాన్ని పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు.

పంచాయతీ	:	ఆకివీడు
2011 ప్రకారం జనాభా	:	32,412
ప్రస్తుతం అంచనా	:	40వేలపైనే
కుటుంబాలు	:	8వేల పైనే
ఎసెస్‌మెంట్లు	:	7050
కుళాయిలు	:	5600
సాధారణ ఆదాయం	:	రూ. 1.85 కోట్లు
14వ ఆర్థిక సంఘం నిధులు	:	60 లక్షలు



ఏమాత్రం వర్షం వచ్చినా రైలు ఫీడరు రహదారి మునకే



సుందరంగా ఉన్న ఆకివీడులో ఓ వీధి

నాలుగు రైల్వేగేట్లు

ఈ గ్రామంలో నాలుగు రైల్వే గేట్లు ఉన్నాయి. దుంపగడపలో రెండు, సిద్ధాపురం రహదారిలో ఒకటి, గుమ్ములూరు రహదారి మరొకటి ఉన్నాయి. ఈ గేట్లు కారణంగా కూడా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిత్యం ట్రాఫిక్ నిలిచిపోతోంది. అన్నింటికంటె ముఖ్యంగా డంపింగుయార్డు సమస్య ఉంది. సిద్ధాపురం వెళ్లే మార్గంలో వెంకయ్యవయ్యేరు వంతెన వద్దే ఈ చెత్తను డంపింగు చేస్తున్నారు. దీనికి సమీపంలో అనేకమంది నివాసం ఉంటున్నారు. సిద్ధాపురం వెళ్లే మార్గంలో ఉండడంతో ఇటు రాకపోకలు సాగించేవారు నానా అవస్థలు పడుతున్నారు. ఇటీవల ఆందోళనకు దిగారు. డంపింగు యార్డుకోసం 30 సెంట్ల పోరంబోకు స్థలాన్ని గుర్తించి అందులో వేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఇంతలో ఈ స్థలం తనదే అని ఓ వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అదీ పెండింగులో ఉండిపోయింది. ఇలా పలు సమస్యలకు సంబంధించి పరిష్కార మార్గాలు ముందుకు సాగకుండా ఉండిపోవడంతో జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు.

అంచనాలు పంపాం... నిధులొస్తే ఇబ్బందులు తీరుస్తాం



గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం కోసం రాత్రింబవళ్లు శక్తివంచన లేకుండా కష్టపడుతున్నాం. గ్రామంలో ఉన్న జాతీయరహదారి, ఆర్‌అండ్‌బీ రహదారులు బాగా దెబ్బతిన్నాయి. వాటి వెంబడి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కోసం అంచనాలు తయారు చేసి పంపించాం. నిధులు మంజూరైతే ఇబ్బందులు తప్పుతాయి.

- గొంట్ల గణపతి, సర్పంచి, ఆకివీడు గ్రామం



ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిన కాలువలు



వర్షం వస్తే సిద్ధాపురం ఆర్‌అండ్‌బీ రహదారి దుస్థితి

నీటి విడుదల తగ్గింపు

నిడదవోలు, న్యూస్‌టుడే: జిల్లాలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల్లో భాగంగా పశ్చిమడెల్టా కాలువలకు బుధవారం సాయంత్రం నుంచి సాగునీటి విడుదలను నియంత్రించారు. ఉదయం 5000 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేయగా సాయంత్రం నుంచి 500 క్యూసెక్కులు తగ్గించి ప్రస్తుతం 4500 క్యూసెక్కుల సాగునీటిని మాత్రమే విడుదల చేస్తున్నారు. గోదావరి పరిధిలోని మూడు డెల్టాలకు 10400 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తుండగా, వాటిలో తూర్పుడెల్టాకు 3600 , మధ్యడెల్టాకు 2300 , పశ్చిమడెల్టాకు 4500 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నారు. పశ్చిమడెల్టా పరిధిలోని ఏలూరు కాలువకు 820 , అత్తిలి కాలువకు 299 , నరసాపురం కాలువకు 1567, ఉండి కాలువకు 1408 , జిఅండ్‌వి కాలువకు 653 క్యూసెక్కుల చొప్పున సాగునీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా గోదావరికి కూడా క్రమంగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం 2,59,932 క్యూసెక్కుల అదనపు జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. దీనిలో భాగంగా ధవళేశ్వరం ఆర్మ్ నుంచి 104042 క్యూసెక్కులు, ర్యాలీ ఆర్మ్ నుంచి 64,414 క్యూసెక్కులు, మద్దూరు ఆర్మ్ నుంచి 34,080 క్యూసెక్కులు, విజ్జేశ్వరం ఆర్మ్ నుంచి 57146 క్యూసెక్కుల అదనపు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

2న ఈదుల్ అజహ నమాజు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: అంజుమన్ ఇముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో సెప్టెంబరు 2న ఈదుల్ అజహ (బక్రీద్) సందర్భంగా ఏలూరు పాతబస్ స్టేషన్ వద్ద ఉన్న కర్బలా మైదానంలో ఉదయం 9 గంటలకు ఈదుల్‌అజహ నమాజ్ నిర్వహిస్తారు. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు ఎస్ఎం అక్బర్, కార్యదర్శి ఎండీ సాదిక్ ఓ ప్రకటనలో తెలిపారు.



మాట్లాడుతున్న ఎస్ఎస్ రావత్

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (సాంఘిక సంక్షేమ శాఖ) ఎస్ఎస్ రావత్ చెప్పారు. జిల్లాలో పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు పౌరసరఫరాల శాఖ ద్వారా నిత్యావసర సరకుల పంపిణీపై కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావత్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలను పంపిణీ చేయాలని.. అప్పుడే వారు ఆరోగ్యంగా ఉండి మంచి భవిష్యత్తును పొందగలుగుతారన్నారు. నిర్ణీత పట్టిక ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు పౌరసరఫరాల సంస్థ ద్వారా సరకులను పంపిణీచేసే విధానాన్ని పశ్చిమలో నమూనా ప్రాజెక్టుగా చేపట్టినట్లు తెలిపారు. దీనిని విజయవంతంగా అమలుచేసి ఇతర జిల్లాలకు ఆదర్శప్రాయంగా నిలవాలన్నారు. సంయుక్త కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.34 లక్షల విలువైన 13 రకాల కూరగాయల విత్తనాలను సరఫరా చేసినట్లు తెలిపారు. ఈ విత్తనాలతో ఖాళీస్థలాల్లో కూరగాయలను పండించి వాటిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు వేలిముద్రల హాజరు విధానం ద్వారా సరకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంలో అక్రమాలకు తావుండబోదన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు ఎం.రామారావు, ఏపీఎస్‌డబ్ల్యుఆర్‌ఈఐఎస్ కార్యదర్శి వి.రాములు, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జనరల్ మేనేజరు వి.వెంకటరమణ, జేసీ-2 షరీఫ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన సరకులను అందించాలి: కలెక్టరేట్‌కు బుధవారం విచ్చేసిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రావత్‌కు ప్రభుత్వ విప్ ప్రభాకర్ పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు నాణ్యమైన సరకులను అందించాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు.

సమస్యలపై పోరాడేది ఏఐఎస్ఎఫే



మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు

కొత్తబస్టాండ్ సెంటర్ (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలపై పోరాడి విజయం సాధించేది ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుబ్బారావు అన్నారు. పట్టణంలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతుల ముగింపు సభ బుధవారం జరిగింది. ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఆవిర్భవించిదని, అప్పటి నుంచి అనేక పోరాటాలు చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో జరిగిన పోరాటంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కార్యకర్తలు బలి అయిన ఘనచరిత్ర ఉందన్నారు. గత మూడు రోజులుగా జరిగిన శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు పలు సమస్యలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. అనంతరం సుబ్బారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.అప్పలస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వై.శంకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.సీతారామ్‌ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సీహెచ్.రంగారావు, ఏఐటీయుసీ నాయకుడు కె.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చోరీ కేసులో జైలు శిక్ష

తణుకు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నేరం రుజువు కావడంతో ఇద్దరికి చెరో ఆర్నెల్లు చొప్పున జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. పెనమంట్ర ఎస్సై జీజే ప్రసాద్ కథనం మేరకు పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామానికి చెందిన సప్పాటి వెంకటనరసింహమూర్తి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో గతేడాది జూన్ 17న రాత్రి బాకీ చెల్లించే నిమిత్తం నగదు తీసుకొని వెళుతుండగా స్థానిక కూడలిలో తాడేపల్లిగూడేనికి చెందిన కుంబాల సుబ్బారావు, చినమర్తి వెంకటేష్ ద్విచక్ర వాహనంపై వెంబడించి నగదు సంచి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో స్థానికులు గమనించి వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. దీనిపై అప్పటి ఎస్సై వీరబాబు కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం నేరం రుజువుకావటంతో జైలు శిక్ష విధిస్తూ తణుకు రెండో అదనపు జ్యుడిషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ జి.దీనా తీర్పుచెప్పారు.

రాష్ట్రస్థాయి హేండ్‌బాల్ పోటీలకు ఎంపిక

చిట్యాల(దేవరపల్లి), న్యూస్‌టుడే: గోపాలపురం మండలం చిట్యాల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన వేముల అయ్యప్ప రాష్ట్రస్థాయి హేండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లాజట్టుకు ఎంపికయ్యాడు. ఈనెల 26వ తేదీన పెదతాడేపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపికపోటీల్లో ప్రతిభ కనపరిచి వచ్చేనెల 2వ తేదీన కృష్ణా జిల్లా జి.కొండూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని, అతని శిక్షకుడు చంద్రశేఖర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వి.ఎల్.నరసమాంబ, ఎస్.ఎం.సి.ఛైర్మన్ షేక్ బాదుషా అభినందించారు.



ఎంపికైన క్రీడాకారుడితో ఉపాధ్యాయులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందో బ్రహ్మ రిపీట్
01:15 డిజ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందో బ్రహ్మ
10:15 డిజ
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా. 9:30).
★ విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00:** పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్)** – లాంబ్ స్కీవర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కోల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గీరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట

మంచం పడుతున్న ప్రజారోగ్యం

శుద్ధి మాట.. నీటి మూట..!



వల్లూరులో మంచినీటి చెరువులో రంగు మారిన నీరు

గణపవరం, భీమడోలు, న్యూస్‌టుడే

వ్యాధులు ప్రబలే వర్షాకాలంలో మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. కలుషిత నీరు ప్రజారోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ కాలంలో గ్రామాల్లోని మంచినీటి ట్యాంకుల్లో నీరు శుభ్రంగా ఉండకపోడం, ట్యాంకుల గోడల కుండే నాచు, ఆల్గేలు ఎండలకు ఎండి క్రమేణా పెచ్చులుగా ఊడి ట్యాంకు అడుగు భాగాన చేరుతోంది. నిత్యం సరఫరా అవుతున్న తాగునీటిలో కలుస్తుంది. ఈ నీటినే ప్రజలు తాగుతుండటంతో వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది.

ప్రపంచ వ్యాప్తంగా కలుషిత నీటి వల్ల ఏటా 30 లక్షల మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు చెబుతున్నాయి. ప్రతి మనిషికి రోజుకు 40 లీటర్ల స్వచ్ఛమైన నీటిని ప్రభుత్వాలు అందించాల్సి ఉంది. కనీసం సరఫరా చేస్తున్న అరకొర నీటినైనా నాణ్యత పరీక్షించే పరిస్థితి జిల్లాలోని ఏ పంచాయతీలో కూడా లేదన్నది వాస్తవం. నీటినాణ్యత పరీక్షించడానికి గతంలో ప్రభుత్వం జారీ చేసిన రసాయనాల కిట్లు మూలకు చేరాయి. గణపవరం మండలపరిధిలో 25 గ్రామ పంచాయతీలున్నాయి. జనాభా సుమారు 70వేలు వరకు ఉంటుంది. వీరి తాగునీటి అవసరాలు తీర్చేందుకు 30 మంచినీటి చెరువులు, 40 ట్యాంకులు, 59 ఫిల్టర్ బెడ్డులు ఏర్పాటు చేశారు. కాలువల ద్వారా వచ్చే నీటితో మంచినీటి చెరువులను నింపి ఆనీటిని అవుట్ లెట్ ద్వారా ఒక్కసారైనా బయటకు వదలకపోవడంతో చెరువులోని నీరు చిక్కబడి తెట్టులా మారిపోతుంది. తాగేందుకు పనికిరాని ఆనీటినే నేరుగా సరఫరా చేస్తున్నారు.



మంచి నీటి ట్యాంకు సమీపంలోని వాల్వుల వద్దకు చేరిన మురుగునీరు, నాచుపువ్వు

అటకెక్కిన నిబంధనలు

మంచినీటి ట్యాంకులను నెలకొకసారైనా శుభ్రం చేయడంతో పాటు ప్రతి రోజూ బ్లీచింగ్ పౌడర్ కలిపిన నీటిని గ్రామస్థులకు సరఫరా చేయాల్సి ఉన్నా... క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆ విధంగా చేస్తున్న పరిస్థితి లేదు. ప్రతి పదివేల లీటర్ల నీటిలో 50 గ్రాముల బ్లీచింగ్ పౌడర్‌ను కలిపి గంట సేపు నిల్వ ఉంచాలి. కుళాయిల మంచి నీటిలో క్లోరిన్ నిర్ధరణ పరీక్ష చేసి, 0.2 నుంచి 0.3 పీపీఎం మధ్య ఉందని నిర్ధరించుకుని ఆ వివరాలను రిజిష్టరులో నమోదు చేయాల్సి ఉంది. పైపు లైన్లను మరమ్మతులు చేయడంతో పాటు వృధా నీటికి అడ్డుకట్ట వేయాలి. వాటర్ ట్యాంకులు, కుళాయిల వద్ద మురుగునీరు వెళ్లేలా కాలువలు ఏర్పాటు చేయాలి. చివరిగా ఫిల్టర్ బెడ్డులను క్రమం తప్పకుండా శుభ్రం చేసి ప్రజలకు శుద్ధి చేసిన నీటిని అందించాలి. శుభ్రం చేసిన వివరాలను ట్యాంకు వద్ద నమోదు చేయాల్సి ఉన్నా ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదు. మండల పరిధిలోని వల్లూరు, చిలకంపాడు, ముగ్గళ్ల, ఎస్.కొండేపాడు, కోమర్రు, దాసుళ్ల కుముదవల్లి, వెంకట్రాజపురం, ముప్పర్తిపాడు, జల్లికాకినాడ, వీరేశ్వరపురం, వాకపల్లి ప్రజలు కలుషిత నీటినే సేవిస్తున్నారు. వీరి గోడును మాత్రం పట్టించుకునే నాథుడే కరవయ్యారు.



చిలకంపాడులో ట్యాంకు శుభ్రం చేసిన వివరాలు నమోదు చేయని దృశ్యం

గ్రామ పంచాయతీల సంఖ్య	908
ఆవాసాలు	2,412
జిల్లా జనాభా(2011 ప్రకారం)	33.08లక్షలు
ప్రభుత్వ చేతి పంపులు సంఖ్య	3,453
వ్యక్తిగత చేతిపంపులు	991
బోరు ద్వారా తాగునీటి సరఫరా పథకాలు	632
రక్షిత మంచినీటి పథకాలు(పి.డబ్ల్యు.ఎస్)	1,810
చిన్న తరహా రక్షిత మంచినీటి పథకాలు	558
సమగ్ర రక్షిత మంచినీటి పథకాల సంఖ్య	24

కలుషిత నీటినే సరఫరా చేస్తున్నారు



వేసవి పూర్తయ్యాక కాలువలకు నీటిని వదిలినప్పుడు మంచినీటి చెరువును నింపారు. అప్పటి నుంచి చెరువు అవుట్ ఫ్లోను అడ్డుకట్ట వేయకపోవడంతో బయట నుంచి కలుషిత నీరు నేరుగా చెరువులోకి వస్తుంది. ఇది ఎన్నిమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు. ఇన్‌ఛార్జ్ పాలనలో నడుస్తుండటంతో సమస్య పరిష్కారం కావడం లేదు. గత్యంతరం లేక ఆనీటినే కాచుకుని తాగుతున్నాం.

-కోరం శ్రీను, వల్లూరు.

శుద్ధి చేయాలి



అవుట్ లెట్ నుంచి చెరువులోకి వచ్చిన నీటిని శుద్ధి చేయకుండా కుళాయిలకు సరఫరా చేస్తున్నారు. దీంతో ఆ నీటిని తాగలేకపోతున్నాం. చెరువులో ప్రస్తుతమున్న నీరు పూర్తిగా చిక్కబడి ఉండటంతో అసలు వాడుకోవడానికే పనికి రాకుండా ఉన్నాయి. ఆనీటిని సేవించి ఇంటిల్లపాది రోగాల బారిన పడుతున్నాం. నీటిని శుద్ధి చేసి సరఫరా చేయాలి.

-కొల్లేపర వెంకటేశ్వరరావు, వల్లూరు.

మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి



గ్రామాల్లో శుద్ధి చేసిన నీటినే ప్రజలకు అందివ్వాలని ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చా. కొన్ని గ్రామాల్లో నీటిని శుద్ధి చేయకుండా నీటిని సరఫరా చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఆయా గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి సమస్యను పరిష్కరిస్తా.

-కె.హరినాథరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, గణపవరం

తొమ్మిది మంది ఎస్సైలకు తాత్కాలిక నియామకాలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వీఆర్‌లో ఉన్న తొమ్మిది మంది ఎస్సైలను వివిధ స్థానాల్లో తాత్కాలికంగా నియమిస్తూ ఎస్పీ ఎం. రవిప్రకాష్ చేరాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ఇటీవల ఏఎస్సైల నుంచి ఎస్సైలుగా ఉద్యోగోన్నతి పొందిన వారు కూడా ఉన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.

పేరు	నియామక స్థానం
ఎస్. సత్యసాయి	భీమవరం వన్‌టౌన్
కె. రాషకృష్ణ	దేవరపల్లి
ఆర్. సత్యనారాయణ	స్పెషల్ బ్రాంచ్
ఎండీ రిజ్వాన్	డీసీఆర్‌బీ
హెచ్. రెహమాన్	పాలకొల్లు టౌన్
ఆర్‌వీ రమణ	తణుకు టౌన్
డి. ధనమ్మ	ఏలూరు మహిళా పోలీసుస్టేషన్
కె. నరసింహమూర్తి	ఏలూరు త్రీటౌన్, అదనపు ఎస్సై



కలపను ఒడ్డుకు చేర్చినఅధికారులు

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

కొత్తూరు (పోలవరం), న్యూస్‌టుడే: పోలవరం మండలంలో గోదావరి నదిలో అక్రమంగా తరలిస్తున్న టేకు, రోజ్‌వుడ్ కలపను పట్టుకున్నట్లు అటవీ శాఖ అధికారి ఎన్. దావీద్‌రాజు బుధవారం చెప్పారు. కొత్తూరు గ్రామానికి ఎదురుగా ఉన్న అగ్రహారం వద్ద నదిలో తెల్లవారుజామున తరలిస్తుండగా సింగన్నపల్లి చెక్‌పోస్టు తనిఖీ అధికారి సోమరాజు, ఏబీవో నరసింహులు, సిబ్బంది కలిసి లాంచీపై వెళ్లి కలపను పట్టుకున్నారు. లాంచీలో టేకు కర్రలు 99, రోజ్‌వుడ్ నాలుగు ఉన్నాయని చెప్పారు. వాటి విలువ రూ. 60 వేలు అని అటవీశాఖాధికారి చెప్పారు.

అర్హులందరికీ న్యాయం చేయాలి

రాజానగరం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు పునరావాసం, పునరాశ్రయం ప్యాకేజీ అమలులో అర్హులైన నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని కోరుతూ శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావుకు ముంపు మండలాలు వేలేరుపాడు, కుక్కునూరుకు చెందిన ప్రజలు విన్నవించారు. రెండు మండలాల నుంచి భారీ సంఖ్యలో నిర్వాసితులు బుధవారం రాజానగరం తరలివచ్చి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అన్ని అర్హతలు ఉన్నా ఆర్‌అండ్‌ఆర్ జాబితాలో అధికారులు పేర్లు లేకుండా చేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తమను అనర్హులుగా జాబితాలో పేర్కొన్నారని అనేక మంది వాపోయారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. స్పందించిన శాసనసభ్యుడు శ్రీనివాసరావు సత్వరమే న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒంటిపల్లి గంగరాజు, ఆవుల బాలకృష్ణారెడ్డి, దుద్దుకూరి రామచంద్రారావు, సుభాష్‌చంద్రబోస్ తదితరుల నాయకత్వంలో వినతిపత్రం ఇచ్చారు. కుక్కునూరు, రాజీవ్‌నగర్, చీరవల్లి, మాదారం, వేలేరుపాడు, రేపాకగుమ్ము, రుద్రంకోట, భూదేవిపేట, తదితర గ్రామాల నుంచి నిర్వాసితులు వచ్చారు.



శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేస్తున్న నిర్వాసితులు

ఇ-దర్శన్ కేంద్రం సర్వర్‌కు మరమ్మతులు

'ఈనాడు' కథనానికి స్పందన

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: తితిదే ద్వారా ఏలూరులో నిర్వహిస్తున్న ఇ-దర్శన్ కేంద్రంలో సర్వర్ వ్యవస్థకు మరమ్మతులు చేసి మెరుగుపరిచారు. కొద్ది రోజులుగా ఈ కేంద్రంలో సర్వర్ మొరాయిస్తుండటంతో దర్శనం టిక్కెట్లు పొందేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఈనెల 28న 'శ్రీనివాసా.. కరుణించవా..!' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కేంద్రంలో కొత్త సర్వర్ బాక్స్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మరమ్మతు పనులు చేయించారు. కొద్దికాలంగా మూగబోయిన టెలిఫోన్ వ్యవస్థను కూడా సరిచేయించారు.

రజకులకు రుణాలు మంజూరు చేయండి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రజకులకు రాయితీతోకూడిన రుణాలను మంజూరు చేయాలని జిల్లా రజకజన సంఘం నాయకులు కోరారు. ఆ సంఘం కార్యకర్తల సమావేశాన్ని ఏలూరులో బుధవారం నిర్వహించారు. జిల్లాలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించి వాటి పరిష్కారం కోసం పలు తీర్మానాలు చేశారు. అనంతరం జిల్లా బీసీ సంస్థ ఈడీ ఎన్. పుష్పలతను రజకజన సంఘం నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లాలో సుమారు 250 రజక సొసైటీలు రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని ఎంతోకాలం అయినప్పటికీ మంజూరు కాలేదని నాయకులు ఆమె దృష్టికి తెచ్చారు. అనేక గ్రామాల్లో రజక విశ్రాంతి భవనాలు నిర్మించాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించినప్పటికీ నిధులు మంజూరు కాలేదన్నారు. విశ్రాంతి భవనాల నిర్మాణం కోసం రూ. 5.40 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను కలెక్టర్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లి తగు పరిష్కార చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ కట్లయ్య, ప్రధాన కార్యదర్శి కె. నాగన్న, సంయుక్త కార్యదర్శి టి. దుర్గారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ మందలించాడని..

☛ ఇంటి నుంచి అదృశ్యమైన యువకుడి ఆత్మహత్య ☛ ఆలస్యంగా వెలుగులోకి..



అడపా సాయిమణి కంఠ(పాతచిత్రం)

రామన్నపాలెం(మొగల్తూరు), న్యూస్‌టుడే: కళాశాలలో మందలించారని మనస్తాపంతో ఇంటినుంచి బయటకు వెళ్ళిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామన్నపాలెం పంచాయతీపరిధి జెట్టిపాలేనికి చెందిన అడపా వెంకటేశ్వరరావు కూమారుడు సాయిమణికంఠ ఓ కళాశాలలో బీటెక్ మొదటి ఏడాది చదువుతున్నాడు. ఇటీవల కళాశాలలో చోటు చేసుకున్న సంఘటనతో సదరు కళాశాల ప్రిన్సిపల్ అతణ్ని మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన ఆ యువకుడు ఈ నెల 24న ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. విద్యార్థి తండ్రి దీనిపై మొగల్తూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇన్‌ఛార్జి ఎస్సై ఏవీ రమణ దీనిపై కేసు నమోదుచేశారు. మరుసటి రోజు పోలీసులు, విద్యార్థి చరవాణి సిగ్నల్ ఆధారంగా గుంటూరు జిల్లా పి. చుండూరులో ఉన్నట్లు తేలడంతో యువకుడి చిన్నాన్న కొండలరావు, ఉపసర్పంచి కడలి ఏసుతో అక్కడకు వెళ్ళి విచారించారు. అదే రోజున రైల్వేస్టేషన్ సమీపంలో ఒక యువకుడు వేగంగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతదేహాన్ని తెనాలి రైల్వేపోలీసులు తీసుకువెళ్ళారని అక్కడివారు తెలిపారు. వారు సదరు మృతదేహాన్ని పరిశీలించి సాయిమణికంఠగా గుర్తించారు. అక్కడే మృతదేహానికి పోస్టుమార్టం చేయించి అనంతరం బుధవారం సాయంత్రం జెట్టిపాలెం తీసుకువచ్చారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

ప్రతిభ

Junior Inter
STUDY PLAN
Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria*.
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ఉద్యోగాలు Jobs

రైట్స్ లిమిటెడ్

గుడ్‌గావ్‌లోని రైట్స్ లిమిటెడ్ కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: ఇంజినీర్: మెకానికల్ - 8, ఎలక్ట్రికల్ - 13.

అర్హత: మెకానికల్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ప్రథమశ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 31 సంవత్సరాలకు మించకూడదు.

చివరి తేదీ: **21 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.rites.com**

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.
బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.
సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.
డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.
ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.
జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.
హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.
ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.
బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.
సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.
డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.
బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.
సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.
డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.
ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.
ii) దిగుమతుల సరళీకరణ.
iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.